www.aakshitha.com

People's voice

# ఆక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

AKSHITHA TV

ప్రతిక్షణం... ప్రజాపక్షం

epaper.aakshitha.com

సంపుటి : 15

సంచిక : 185

బుధవారం 30, ఏప్రిల్ 2025

పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00

Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra

చీఫ్ ఎడిటర్ : యం.దాస్

akshithanews

akshithatelugudaily








# నేడు విజయవాడకు సిఎం రేవంత్

## దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు

## పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు.. ఉదయం 10.40 గంటలకు కానూరు ధనేకుల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణానికి చేరుకుంటారు.. ఉదయం 10.50 గంటల నుండి 11.30 గంటల వరకు అయన కల్యాణ మండపం నందు.. దేవినేని ఉమా కుమారుడు వివాహానికి హాజరై.. వధూవరులను ఆశీర్వదించనున్నారు.. విజయవాడ నుంచి తిరిగి మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట్ ఎయిర్‌పోర్ట్‌కు చేరుకోనున్నారు సీఎం రేవంత్ రెడ్డి.. కాగా, గత వారం హైదరాబాద్‌లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు.. తన కుమారుడు వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను సీఎంకు అందించి వివాహానికి రావాల్సిందిగా ఆహ్వానించారు.. మరోవైపు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో సుదీర్ఘకాలం తెలుగుదేశం పార్టీలో పనిచేసిన రేవంత్ రెడ్డి.. దేవినేని ఉమాతో సన్నిహితంగా ఉండేవారు.. ఆ తర్వాత పార్టీ మారి.. తెలంగాణ సీఎం అయినా.. వారి మధ్య స్నేహ బంధం కొనసాగుతోంది.. దీంతో, మిత్రుడి ఆహ్వానం మేరకు ఆయన కుమారుడి వివాహానికి హాజరుకాబోతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి.. ఇక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కూడా ఈ వివాహానికి హాజరు అయ్యే అవకాశం ఉండడంతో.. పెళ్లి వేడుకలో రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలు కలుసుకునే అవకాశం లేకపోలేదు..

# తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

## ఆదివాసీల ప్రయోజనాలకు విఘాతం కలిగించొద్దు

## మంత్రి సీతక్క వెల్లడి

వరంగల్, అక్షిత ప్రతినిధి :

ఆదివాసీల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆపరేషన్ కగార్‌ను తక్షణం నిలిపివేయాలని మంత్రి సీతక్క డిమాండ్ చేశారు. శాంతియుత వాతావరణం నెలకొల్పడమే ప్రభుత్వాల లక్ష్యంగా ఉండాలన్నారు.మావోయిస్టు పార్టీలను సమూలంగా అంతమొందించడమే లక్ష్యంగా కొనసాగుతున్న ఆపరేషన్ కగార్‌పై మంత్రి సీతక్క స్పందించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ, చత్తీస్‌గడ్ సరిహద్దుల్లో శాంతియుత వాతావరణం నెలకొనాలని అన్నారు. మధ్యభారతంలోని ఆదివాసి ప్రాంతాలు రాజ్యాంగంలోని షెడ్యూల్ 5 పరిధిలోకి వస్తాయని తెలిపారు. అక్కడ ఆదివాసీలకు ప్రత్యేక హక్కులుంటాయన్నారు. ఆదివాసి ప్రాంతాల్లో ప్రత్యేక పరిపాలన విధానాలు ఉంటాయని చెప్పుకొచ్చారు. అందుకే ప్రభుత్వాలు రాజ్యాంగబద్ధంగా వ్యవహరించి వారి శాంతియుత జీవన విధానానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చూడాలని అన్నారు. ప్రభుత్వాలు రాజ్యాంగానికి లోబడే వ్యవహరించాలని సూచించారు. బల ప్రయోగంతో కాకుండా, చర్చల ద్వారా సమస్య పరిష్కారం జరిగేలా కేంద్ర ప్రభుత్వం వ్యవహరించాలని ఆదివాసి బిడ్డగా కోరుకుంటు-న్నానని తెలిపారు. ఆదివాసీల హక్కులను ఎవరూ కాలరాయవద్దన్నారు. ఆ జాతి బిడ్డగా ఆదివాసులకు అండగా నిలుస్తానని స్పష్టం చేశారు. ఆపరేషన్ కగార్‌తో ఆదివాసీలు తీవ్ర భయాందోళనతో ఉన్నారన్నారు. మావోయిస్టుల శాంతి చర్చల ప్రతిపాదనకు కేంద్రం సానుకూలంగా స్పందించాలని కోరారు. రెండు వైపుల ప్రాణ నష్ట నివారణకు శాంతి చర్చలు మార్గం చూపుతాయని అన్నారు. కాగా.. మంత్రి సీతక్కను పీఎస్ కమిటీ- బృందం కలిసింది. కాగా.. తెలంగాణ - ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని కర్రెగుట్టలపై ఎనిమిదవ రోజు భద్రతా బలగాల కుంబింగ్ కొనసాగుతోంది. హెలికాప్టర్ ద్వారా కర్రెగుట్టలపైకి భారీగా బలగాలు చేరుకుంటున్నాయి. కర్రెగుట్టలపై తాత్కాలిక బేస్ క్యాంపు ఏర్పాటు- చేస్తున్నట్లు- సమాచారం. బేస్ క్యాంప్ కోసమే బలగాలు, ఆయుధ సామాగ్రిని హెలికాప్టర్ ద్వారా భద్రతా బలగాలు తరలిస్తున్నాయి. ఆపరేషన్ కర్రెగుట్టలపై కేంద్రం ప్రభుత్వం వెనక్కి తగ్గడం లేదు. ఛత్తీస్‌గఢ్, కేంద్ర ప్రభుత్వాల సమన్వయంతో కేంద్ర బలగాలు, ఛత్తీస్‌గఢ్ బలగాలు గత వారం రోజులుగా కూంబింగ్ కొనసాగుతోంది. ఆపరేషన్ కర్రెగుట్టలు నిలిపివేయాలని ఓ వైపు ప్రజాసంఘాలు, పౌరహక్కుల నేతలు డిమాండ్ చేస్తున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి. అటు- మావోయిస్టులు కూడా ఇప్పటికే మూడు నాలుగు సార్లు లేఖలు రాసినప్పటికీ కేంద్రం మాత్రం వెనక్కి తగ్గడం లేదు. అంతేకాకుండా కర్రెగుట్టలపై బేస్ క్యాంప్‌ను ఏర్పాటు- చేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈరోజు ఒక్కరోజే వెంకటాపురం సీఆర్పీఎఫ్ క్యాంపు నుంచి కర్రెగుట్టలపైకి రెండు హెలికాప్టర్లు నాలుగు సార్లు అక్కడకు వెళ్లి బలగాలు, మందుగుండు సామాగ్రిని తరలించాయి. ఇటీ-వల వడదెబ్బ కారణంగా 40 మంది జవాన్లు వెనక్కి వచ్చినప్పటికీ రెట్టింపు సంఖ్యలో బలగాలను చేరవేస్తూ కూంబింగ్ ఆపరేషన్ కొనసాగిస్తున్నారు.

# కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

## కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం

## సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటి పాలు చేశారు

## అయినా సిగ్గూ ఎగ్గు లేకుండా మాట్లాడితే ఎలా

## బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు. కావాలని ఎదురుదాడి చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఇంతపెద్ద కుంభకోణం జరిగి లక్షకోట్లు నీటి పాలైతే దానిమీద వారికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. 'ఎన్‌డీఎస్‌ఏ ఎవరు..? వాళ్లెవరు నివేదిక ఇవ్వడానికి' అని కించపరిచేలా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఎక్కువ కమిషన్లు వస్తాయని గత ప్రభుత్వ నేతలు కాళేశ్వరం ప్రాజెక్టు చేపట్టారని ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన కాళేశ్వరం ప్రాజెక్టుపై ఇటీవల ఎన్‌డీఎస్‌ఏ ఇచ్చిన నివేదికపై పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కమిషన్ల కోసం ప్రాజెక్టు అంచనాను భారీగా పెంచుకుంటూ పోయారని మండిపడ్డారు. రూ.80వేల కోట్లకు అనుమతులు తీసుకుంటే..ఇప్పటికే రూ.లక్ష కోట్లు దాటిపోయిందని అన్నారు. వివిధ పేర్లతో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి రుణాలు తీసుకున్నారు. అధికశాతం వడ్డీకి స్వల్పకాలిక రుణాలు తీసుకున్నారు. భారాస హయాంలోనే ప్రాజెక్టు నిర్మించారు. వాళ్ల హయాంలోనే కూలిపోయింది. ఇంతకన్నా సిగ్గుచేటు మరోటి ఉండదన్నారు. బ్యారేజీ పూర్తయిన తొలి ఏడాదిలోనే లోపాలు బయటపడ్డాయి. లోపాలు ఉన్నాయని ఇంజినీర్లు చెప్పినా సరే.. పట్టించుకోకపోవడంతో నష్ట తీవ్రత పెరిగింది. మేడిగడ్డ నిర్మాణంలో లోపాలపై భారాస ఉన్నప్పుడు కూడా ప్రాథమిక నివేదిక ఇచ్చారు. బ్యారేజీ లోపలి భాగంలో నీళ్లు భూమిలోకి పోయి బ్యారేజీ వెలుపలకు వస్తున్నాయి. బ్యారేజీ నిర్మాణానికి మట్టి పరీక్షలు, నాణ్యత పరీక్షలు చేయలేదు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లోనూ సీపేజీ ఉందని ఎన్‌డీఎస్‌ఏ నివేదిక చెబుతోంది. నిర్మాణం మొదలుపెట్టిన 6 నెలల తర్వాత సీడబ్ల్యూసీకి డీపీఆర్ పంపించారు. ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చవద్దని ఐదుగురు విశ్రాంత ఇంజినీర్లతో కేసీఆర్ ఏర్పాటు- చేసిన నిపుణుల బృందమే చెప్పింది. సీడబ్ల్యూసీకి ఇచ్చిన డీపీఆర్‌లో కూడా తర్వాత ఇష్టారాజ్యంగా మార్పులు చేశారు. డీపీఆర్‌కు విరుద్ధంగా కేసీఆర్ ఎలా చెప్తే అలా నిర్మించేశారు. భారాస నేతల నిర్లక్ష్యం, కక్కుర్తి, అవినీతి వల్ల ప్రాజెక్టు పనికిరాకుండా పోయిందని ఉత్తమ్ మండిపడ్డారు. వజ్రోత్సవ సభలో ఏదేదో మాట్లాడిని కెసిఆర్ దీనిపై ఎందుకు నోరు మెదపలేదన్నారు. ఎన్‌డీఎస్‌ఏ అనేది పార్లమెంట్ చట్టం ద్వారా ఏర్పడింది. చట్టం చేసినప్పుడు భారాస ఎంపీలు మద్దతిచ్చారు.

# మిస్ వరల్డ్ పోటీలకు పటిష్ట ఏర్పాట్లు

## లోటు పాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు

## చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి

## అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి





హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు. మిస్ వరల్డ్ 2025 ఏర్పాట్లపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్షలో భాగంగా ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచనలు చేశారు. ఈ పోటీలకు వచ్చే అతిథులు .. తెలంగాణలోని చారిత్రక కట్టడాలు, పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు- చేయాలన్న సూచించారు. విభాగాల వారీగా ఏర్పాట్ల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులను నియమించాలని ఉన్నతాధికారులకు సీఎం వివరించారు. అలాగే నగరంలో పెండింగ్‌లో ఉన్న బ్యూటిఫికేషన్ పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలన్నారు. ఈ మిస్ వరల్డ్ పోటీలు ప్రారంభమయ్యే నాటి నుంచి పూర్తయ్యే వరకు చేపట్టే కార్యక్రమాలు, ఏర్పాట్లకు సంబంధించిన పూర్తి స్థాయి ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. హైదరాబాద్ వేదికగా 72వ మిస్ వరల్డ్ పోటీలు జరగనున్నాయి. ఇవి మే 7వ తేదీ నుంచి జూన్ 2వ తేదీ వరకు జరగనున్నాయి. వేర్వేరు వేదికలపై వేర్వేరు థీమ్‌లతో వీటిని చేపట్టేందుకు ప్రణాళిక రూపొందించారు.దేశ,విదేశాల నుంచి మిస్ వరల్డ్ పోటీ-ల్లో పాల్గొనేందుకు అతిథులు మే 6, 7 తేదీల్లో హైదరాబాద్ తరలిరానున్నారు. మే 10వ తేదీన గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో మిస్ వరల్డ్ పోటీ-లు ప్రారంభమవుతున్నాయి. మే 12వ తేదీన బుద్ధభవన్‌లో అందాల భామలతో అధ్యాత్మిక పర్యటన ఏర్పాటు- చేశారు. ఈ సందర్భంగా నాగార్జునసాగర్, హదరాబాద్‌లలో హెరిటేజ్ వాక్‌లు ఏర్పాటు- చేశారు. ఇక మే 13వ తేదీన చౌమహల్లా ప్యాలెస్‌లో సుందరాంగులు, అతిథులకు వెలకం డిన్నర్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

# పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

## సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు

## పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం

## కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పాకిస్తాన్ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ వ్యవహరిస్తోందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ బాధ్యతను మరిచి ప్రధానమంత్రిని కించపరిచేలా సోషల్ మీడియా పోస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. దాయాది దేశంతో యుద్ధమేఘాలు కమ్ముకున్న సమయంలో.. బాధ్యతాయుత ప్రతిపక్షంగా వ్యవహరించాల్సిన కాంగ్రెస్ పార్టీ.. అన్ని విలువలకు తిలోదకాలిచ్చింది. పాకిస్తాన్, ఉగ్రవాదులు మాట్లాడుతున్న భాషలో.. మాట్లాడుతోంది. పాకిస్తాన్ మంత్రులు, కాంగ్రెస్ పార్టీ నేతల ఆలోచన ఒకే రకంగా ఉందని అర్థమవుతోందన్నారు. పాకిస్తాన్ మంత్రులు.. భారతదేశానికి వ్యతిరేకంగా మాట్లాడితే, దానికి మద్దతుగా కాంగ్రెస్ నేతలు మాట్లాడటం సిగ్గుచేటు. కాంగ్రెస్ నేతలు చేసిన ట్వీవట్లను పాకిస్తాన్ రీట్వీట్ చేయడం.. వీరిద్దరి మధ్య ఉన్న అక్రమ స్నేహబంధానికి అద్దం పడుతోంది. పహల్‌గామ్ ఘటన తర్వాత.. భారతీయుల రక్తం ఉడుకుతోంది. పాక్ కు దిమ్మతిరిగే సమాధానం ఇస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ సమయంలో ప్రధానమంత్రికి, కేంద్ర ప్రభుత్వానికి, భారతీయ సైన్యానికి అండగా ఉండాల్సిన బాధ్యతను మరిచిన కాంగ్రెస్ పార్టీ.. ఉగ్రవాదుల భాషలో మాట్లాడుతుండటం అత్యంత హేయమైనచర్య. ప్రధానమంత్రి చిత్రంలో తలను తొలగించి 'గాయబ్'అని పోస్టు చేయడం కాంగ్రెస్ పార్టీలో పెరుగుతున్న అసహనానికి నిదర్శనమని అన్నారు. ఈ సారి కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో మజ్లిస్ పార్టీకి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మద్దతిచ్చాయి. మజ్లిస్ పార్టీతో ఒప్పందం కుదుర్చుకున్నారు. మజ్లిస్ పార్టీని ఎదిరించే సత్తా బీజేపీకే ఉందనే సంకేతాలు స్పష్టంగా హైదరాబాద్ ప్రజలకు ఇచ్చాం.. రాబోవు గ్రేటర్ ఎన్నికల్లో బీజేపీ, మజ్లిస్ పార్టీల మధ్యే పోటీ ఉంటుందని కిషన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో కంటే మోడీ వచ్చాక ఉగ్రవాదం పూర్తిగా తగ్గింది.. కాంగ్రెస్ హయాంలో హైదరాబాద్ లో అనేక సార్లు బాంబు బ్లాస్ట్ లు జరిగాయి.. ఉగ్రవాదంపై జీరో టోలరెన్స్ విధానంతో మంచి ఫలితాలు వచ్చాయి.. 370 రద్దు తర్వాత కశ్మీర్ అభివృద్ధి వైపుకు పయనిస్తుంది.. కశ్మీర్ అభివృద్ధి ఈ దేశంలో ఉన్న అంతర్గత శక్తులకు, పాకిస్తాన్ శక్తులకు ఏమాత్రం ఇష్టం లేదు.. శాంతి సమస్యతో ముందుకు వెళ్తున్న కశ్మీర్ ను చూసి పాకిస్తాన్ సహించలేకపోతుంది.. పెహల్గంలో హిందువులు, ముస్లింలను విభజించి, అతి కిరాతంగా కాల్చి చంపారు.. కశ్మీర్ సినిమాను నాడు కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకింది.. నేడు పెహల్గం ఘటన అదే కశ్మీర్ ఫైల్స్ సినిమాను తలపించింది.. పెహల్గం ఘటనను యావత్ దేశం వ్యతిరేకిస్తోంది.. దేశం శాంతి, సామరస్యంతో ఉండాలి.. ఉగ్ర శక్తులు భారతాన్ని ఏం చెయ్యలేవు.. భారత ప్రజలు ఐకమత్యంతో కలిసి ముందుకు నడవాలని మంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

# ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం

## హాజరైన రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :

జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో గతవారంలో 26 మంది టూరిస్టులను పొట్టనపెట్టుకున్న ఉగ్రదాడి నేపథ్యంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మంగళవారం సాయంత్రం తన నివాసంలో అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. పరిస్థితిని సమీక్షించారు. కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ అనిల్ చౌహాన్‌లు ఈ సమావేశంలో పాల్గొన్నారు. త్రివిధ దళాధి పతులు జనరల్ ఉపేంద్ర ద్వివేది (ఆర్మీ), అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి (నేవీ), అమర్ ప్రీత్ సింగ్ (ఎయిర్‌ఫోర్స్) సైతం హాజరయ్యారు.జాతీయ భద్రతాంశాలపై విధాన నిర్ణయాలు తీసుకునే కేబినెట్ భద్రతా వ్యవహారాల కమిటీ- బుధవారంనాడు కీలక సమావేశం జరుపనుంది. దీనికి ప్రధానమంత్రి అధ్యక్షత వహించనున్నారు. ఈ కీలక సమావేశానికి ముందుగానే మోదీ నివాసంలో త్రివిధ దళాధిపతులు, అజిత్ దోవల్ తదితరులు మంగళవారం సమావేశం కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. జమ్మూకశ్మీర్‌లో భద్రతా పరిస్థితిపై ప్రధానమంత్రికి సోమవారంనాడు సుమారు 40 నిమిషాల పాటు- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ప్రధానమంత్రికి వివరించారు. మరోవైపు పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో తీసుకుంటు-న్న చర్యలు, భద్రతపై సమీక్షించేందుకు హోం మంత్రిత్వ శాఖకార్యాలయంలో మంగళవారం సాయంత్రం అత్యున్నత స్థాయి భద్రతా సమావేశం నిర్వహించారు. దీనికి హోం శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ అధ్యక్షత వహించారు.

# దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

## రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం

## భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

వరంగల్, అక్షిత ప్రతినిధి :

దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి నిలుస్తుందని రెవెన్యూ, హౌసింగ్ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కార మార్గం చూపాలన్న సంకల్పంతో ప్రభుత్వం భూ భారతి రెవెన్యూ చట్టాన్ని తెచ్చిందని అన్నారు. ఈ చట్టం రైతులకు శ్రీరామరక్ష అని అన్నారు.భూ భారతి 2025 చట్టంపై మంగళవారం వరంగల్ నగరంలోని నాని గార్డెన్స్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభ ప్రారంభానికి ముందు తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు. అనంతరం భూ భారతి చట్టంపై ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రదర్శించి అందులోని అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.అనంతరం మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ధరణి వల్ల రైతుల వారసత్వంగా వచ్చే భూమిని అనుభవించలేక అనేక సమస్యలు ఏర్పడ్డాయని, వాటి చిక్కుముడి విప్పడానికే భూ భారతి దోహదపడుతుందని తెలిపారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచల వ్యవస్థను తీసుకువచ్చినట్లు- తెలిపారు. సభలో రైతులు కొంగరి భాస్కరరావు, విజయ్ కుమార్, గోపాల రాధాకృష్ణ సమస్యలను నేరుగా అడిగి తెలుసుకుని పరిష్కరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. భూ భారతి చట్టం ప్రజలకు అందినప్పుడు దానికి సార్ధకత చేకూరుతుందని, అందుకు అధికారులు నిబద్ధతతో పనిచేయాలన్నారు. రికార్డుల్లో తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, భూముల సర్వే, మ్యాప్ తయారీ , పెండింగ్ సాదాబైనామా దరఖాస్తుల పరిష్కారంలో అధికారులు నిజాయితీగా పనిచేయాలని, లేకుంటే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. వరంగల్ నగర పరిధిలోని 32వ డివిజన్ బిఆర్‌నగర్‌లో మంగళవారం సన్నబియ్యం లబ్ధిదారుడు సింగబోయిన అనిల్ కుమార్ ఎల్లమ్మ ఇంట్లో మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, ఎంఎల్ఏ నాగరాజు, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, బల్దియా కమిషనర్ అశ్విని థానాజీ వాకడే భోజనం చేశారు. లబ్ధిదారులు అందించిన ఆతిథ్యానికి ముగ్ధులైన మంత్రులు అన్నదాత సుఖీభవ అంటూ కుటుంబ సభ్యులను శాలువతో సత్కరించి, నజరానా అందజేశారు.

AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం

www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY




epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
బుధవారం 30, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 సంచిక : 185 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్

## మిస్ వరల్డ్ పోటీలకు

# పటిష్ట ఏర్పాట్లు



- లోటు పాట్లు లేకుండా పక్కాగా భద్రతా చర్యలు
- చారిత్రక ప్రాంతాల సందర్శనకు ఏర్పాటు చేయండి
- అధికారులను ఆదేశించిన సిఎం రేవంత్ రెడ్డి

వార్త 2లో



మిస్ వరల్డ్ పోటీలను అ÷-యతంత కట్టుదిట్టమైన భద్రతమధ్య నిర్వహించాలని, ఎక్కడా లోటుపాట్లు రాకుండా చూసుకోవాలని సిఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పోటీల్లో పాల్గొనేందుకు వస్తున్న వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని ఉన్నతాధికారులనురేవంత్ రెడ్డి ఆదేశించారు. అందులోభాగంగా ఎయిర్ పోర్టులు, అతిథులు బస చేసే హోటళ్లతోపాటు అందాల పోటీలు జరిగే ప్రదేశాల్లో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలని పోలీస్ ఉన్నతాధికారులను ఆదేశించారు.

## హైదరాబాద్‌ను వీడిన నలుగురు పాక్ జాతీయులు

### దుబాయ్ మీదుగా పాక్‌కు పయనం

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్ వాసుల వీసాలు రద్దు చేస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకోవడంతో పాటు, వారు వెంటనే దేశం విడిచి వెళ్లాలని ఆదేశించడంతో హైదరాబాద్‌లో ఉన్నవారు తిరుగు ప్రయాణం కట్టారు. భారత్‌లో ఉన్న పాకిస్థాన్ పౌరులు దేశాన్ని విడిచి వెళ్లేందుకు మంగళవారం చివరి రోజు కావడంతో పాకిస్థానీలు దేశం విడిచి హుటాహుటిన తమ దేశానికి పయనమయ్యారు. అలాగే హైదరాబాద్‌లో ఉన్న పాకిస్థాన్ వాసులను గుర్తించిన పోలీసులు.. వారు వెంటనే నగరం విడిచి పెట్టిపోవాలని హెచ్చరికలు జారీ చేశారు. దీంతో పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడుతున్నారు. తాజాగా నలుగురు పాకిస్థానీలు హైదరాబాద్‌ను వీడి పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. ఆ నలుగురిలో ఒక పురుషుడు, ఇద్దరు స్త్రీలు, మరో బాలుడు ఉన్నారు. వీరంతా కూడా శంషాబాద్ విమానాశ్రయం నుంచి దుబాయ్ మీదగా పాకిస్థాన్‌కు వెళ్లిపోయారు. నలుగురు పాకిస్తానీలు ఆదివారమే హైదరాబాద్ నుంచి వెళ్ళిపోయారు. తెలంగాణలో మరికొంత పాకిస్తానీలకు సంబంధించిన డాక్యుమెంట్లను పోలీసులు వెరిఫై చేస్తున్నారు.



## నేడు విజయవాడకు సిఎం రేవంత్

- దేవినేని ఉమ తనయుడి వివాహానికి హాజరు
- పెళ్లిలో చంద్రబాబును కలుసుకునే ఛాన్స్

వార్త 2లో

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. బుధవారం విజయవాడ వెళ్లనున్నారు.. బెజవాడలో జరగనున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు కుమారుడు వివాహానికి హాజరు కాబోతున్నారు రేవంత్ రెడ్డి.. ఇక, విజయవాడ పర్యటన కోసం ఉదయం 9.15 గంటలకు హైదరాబాద్‌లోని బేగంపేట ఎయిర్‌పోర్ట్ నుంచి బయల్దేరి వెళ్లనున్నారు..

## నేడు తెలంగాణ టెన్త్ ఫలితాలు విడుదల

ఏర్పాట్లు చేసిన విద్యాశాఖ

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



తెలంగాణ పదో తరగతి ఫలితాలు బుధవారం విడుదల కానున్నాయి. ఈ మేరకు విద్యాశాఖ అధికారికంగా ప్రకటించింది. ఈ సారి కొత్తగా మార్కులతో పాటు- సబ్జెక్టుల వారీగా గ్రేడ్స్ ప్రకటించనున్నారు. ఆ విధంగానే మార్క్స్ మెమోలు జారీ కానున్నాయి. మార్చి 21 నుంచి ఏప్రిల్ 4వ తేదీ వరకు జరిగిన పది పరీక్షలకు 5 లక్షల మంది విద్యార్థులు హాజర య్యారు. విడుదలయిన పదో తరగతి ఫలితాలను వెబ్‌సైట్‌లో చూసుకోవచ్చు. ఇక నుంచి పదో తరగతి మె మోల్లో సబ్జెక్టులవారీగా మార్కులు, గ్రేడ్లు ఇవ్వనున్నారు. జీపీఏ అనేది తీసి వేయనున్నారు. మార్కుల మెమోలపై సబ్జెక్టుల వారీగా రాత పరీక్షలు, ఇంటర్నల్ పరీక్షల మార్కులు, మొత్తం మార్కులు, గ్రేడు పొందుపరచనున్నారు.



## ప్రధాని నివాసంలో మరోమారు అత్యున్నత సమావేశం

వార్త 2లో

## కాళేశ్వరం అవినీతిని కప్పిపుచ్చే యత్నం

- కేంద్రం నివేదకను తప్పుపట్టడం దుర్మార్గం
- సొంత నిర్ణయాలతో లక్షకోట్లు నీటి పాలు చేశారు
- అయినా సిగ్గూ ఎగ్గ లేకుండా మాట్లాడితే ఎలా
- బిఆర్ఎస్ నేతల తీరుపై మండిపడ్డ మంత్రి ఉత్తమ్



వార్త 2లో

కాళేశ్వరం ప్రాజెక్టులో తీవ్రమైన లోపాలు ఉన్నట్లు ఎన్‌డీఎస్‌ఏ నివేదిక ఇచ్చిన తర్వాత కూడా భారాస నేతలు సిగ్గుపడటం లేదని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి విమర్శించారు.



## పాక్ ప్రతినిధుల్లా కాంగ్రెస్ నేతల తీరు

సోషల్ మీడియాలో మోడీపై అభ్యంతరకర పోస్టులు
పాక్ నేతలు రీ ట్వీట్ చేయడం దేనికి సందేశం
కాంగ్రెస్ నేతల తీరుపై మండిపడ్డ కిషన్ రెడ్డి

వార్త 2లో



## తక్షణమే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలి

వార్త 2లో



## దేశానికి రోల్ మోడల్‌గా భూ భారతి

- రాష్ట్రంలో భూ సమస్యలన్నింటికీ శాశ్వత పరిష్కారం
- భూభారతి అవగాహన సదస్సులో మంత్రి పొంగులేటి

వార్త 2లో



## ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

వార్త 4లో

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# అమెరికన్ క్యాంపస్‌లలో భయోత్పాతం

## సంపాదకీయం...

**అమెరికన్ విద్యా సంస్థలలో ఉన్న విదేశీ విద్యార్థులంతా ఇప్పుడు చాలా భయపడిపోతున్నారు. వాళ్ళని ఎత్తుకుపోవచ్చు లేదా వాళ్ళుంటున్న ప్రదేశాలకు వందలాది మైళ్ళ దూరంలో ఉండే నిర్బంధ కేంద్రాలకు వాళ్ళని తరలించవచ్చు. అక్కడ ఎంతకాలమైనా నిర్బంధించవచ్చు, ఆ తర్వాత వాళ్ళని వాళ్ల స్వదేశాలకు పంపేయవచ్చు. అక్కడి చట్టాలను ఉల్లంఘించినందుకు కాదు. కేవలం అక్కడి అధికారులు వాళ్ళకి తోచినట్టు వ్యవహరించడమే కారణం. కచ్చితమైన అంచనాలు లేవు కాని కనీసం 1500 మంది విద్యార్థులకు ఇప్పటిదాకా వీసాలు రద్దయ్యాయి. వారందరినీ త్వరలో వారి వారి దేశాలకు వెనక్కి పంపేయనున్నారు. ఆ విద్యార్థులలో ఎక్కువమంది "యూదు వ్యతిరేకత"ను కనబరచినందుకుగాను వారిని లక్ష్యంగా చేసుకున్నామని అధికారులు అంటున్నారు.**

అయితే ఈ "యూదు వ్యతిరేకత" అంటే ఏమిటన్నది ఎవరు తేలుస్తారంటే అదంతా అక్కడి అధికారుల ఇష్టమే. ఏ యే కార్యకలాపాలు "యూదు వ్యతిరేకత"గా పరిగణించబడతాయో నిర్దేశించే నిబంధనలు కాని, పరిధులు కాని ఎక్కడా లేవు. టఫ్ట్స్ యూనివర్సిటీ అని ఒకటుంది. అక్కడి విద్యార్థులు 'టఫ్ట్స్ డైలీ' అనే పత్రికను నడుపుతారు. ఆ పత్రికలో ఇజ్రాయిల్ నుండి పెట్టుబడులను ఉపసంహరించాలని యూనివర్సిటీని కోరుతూ ఒక సంపాదకీయ వ్యాసం మరొకరితో కలిసి రాసినందుకు ఒక విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. మరొక విద్యార్థికి ఒక బంధువు ఉన్నారు. ఆ బంధువు హమాస్ కి సలహాదారుగా పని చేశారు. ఒక దశాబ్దం కిందట ఆ పదవిని వదిలేశారు. పైగా 2023లో హమాస్ చేసిన దాడిని విమర్శించారు కూడా. అయినా సరే ఈ విద్యార్థిని లక్ష్యంగా చేసుకున్నారు. సోషల్ మీడియాలో పోస్టులు కూడా విద్యార్థులను ఇక్కట్లపాలు చేయవచ్చు. విద్యార్థుల సోషల్ మీడియా పోస్టులన్నింటినీ ఇప్పుడు అక్కడ అధికారులు పరిశీలిస్తున్నారు. వాటిని బట్టి ఎవరిని ఎత్తుకుపోవచ్చు, ఎవరిని నిర్బంధించబచ్చు, ఎవరిని వారి స్వదేశాలకు తిప్పి పంపవచ్చు అన్నది నిర్ధారించనున్నారు. దాంతో భయపడిపోతున్న విద్యార్థులు వాళ్ళ సోషల్ మీడియా పోస్టుల్ని డిలీట్ చేసే పనిలో పడ్డారు.

ఇంతకూ "యూదు వ్యతిరేకత"ను వ్యక్తం చేయడం అనేది చట్ట విరుద్ధం అని ఎక్కడా చెప్పలేదు. దానిపై చర్యలు తీసుకోవచ్చునని కూడా ఎక్కడా చెప్పలేదు. తాము లక్ష్యంగా చేసుకుని శిక్షిస్తున్న




విద్యార్థులంతా అమెరికన్ విదేశాంగ విధానానికి విరుద్ధంగా పని చేస్తున్నారని మాత్రమే అధికారులు చెప్తున్నారు. అమెరికా ప్రపంచవ్యాప్తంగా యూదు వ్యతిరేకత అనేది లేకుండా చేయాలన్న లక్ష్యాన్ని కలిగివుంది. ఆ విధానాన్ని విమర్శించే విధంగా ఏ విదేశీ విద్యార్థి అయినా మాట్లాడినా, సోషల్ మీడియా పోస్టులు పెట్టినా ఆ విద్యార్థిని వెనక్కి పంపేస్తాం అన్నది అమెరికా పాలసీగా ఇప్పుడు ఉంది. కోట్లాది మంది పాలస్తీనియన్లను నిర్వాసితులుగా మార్చి వారి భూభాగాలను స్వాధీనం చేసుకుని అక్కడ ఇజ్రాయిల్ అనే దేశాన్ని ఏర్పాటు చేసిన "ఆక్రమణ వలసవాదాన్ని" గురించి కాస్సేపు మరిచిపోదాం. గాజాలో ఒక జాతినే ఉనికిలో లేకుండా చేయడానికి ఇజ్రాయిల్ సాగిస్తున్న నరమేధం, అది మానవత్వ విలువలను ఎంత ఘోరంగా నాశనం చేస్తున్నప్పటికీ, దానినీ కాస్సేపు పక్కన పెడదాం. ఈ నరమేధానికి వ్యతిరేకంగా అనేకమంది యూదు విద్యార్థులే గొంతెత్తి నిరసనలలో భాగస్వాములౌతున్నారన్న వాస్తవాన్నీ పక్కన పెడదాం. నెతాన్యహు ప్రభుత్వం గాజాలో సాగిస్తున్న దుర్మార్గాన్ని ఇజ్రాయిల్ లోని మెజారిటీ ప్రజానీకం సైతం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారన్నదీ పక్కన పెడదాం. "యూదు వ్యతిరేకత" వేరు. "యూదు జాత్యహంకార విస్తరణవాదం" వేరు అన్న దాన్నీ పక్కన పెడదాం. ఇక్కడ విషయం ఏమంటే అమెరికన్ ప్రభుత్వం ఎవరినైనా, ఏదో ఒక సాకుతో వెనక్కి పంపేసే హక్కు తనకు ఉన్నట్టు వ్యవహరిస్తోంది. యూదు వ్యతిరేకత అన్నది ఒక సాకు మాత్రమే. అమెరికన్ ప్రభుత్వ విధానాలతో, చర్యలతో విభేదించే ఏ అంతర్జాతీయ విద్యార్థినైనా వాళ్లు తమ దాడులకు లక్ష్యంగా చేసుకుంటున్నారు. ఇప్పుడు విదేశీ విద్యార్థుల మీద, విదేశీ ప్రొఫెసర్ల మీద–వాళ్ళు గ్రీన్ కార్డు హోల్డర్లు అయినప్పటికీ– దాడులు సాగిస్తున్న అమెరికన్ ప్రభుత్వం రేపు తన స్వంత పౌరుల మీద కూడా ఇదే మాదిరిగా దాడులు చేయదన్న గ్యారంటీ ఏమైనా ఉందా? అమెరికన్ రాజ్యాంగం లోని మొదటి అమెండ్‌మెంట్ వాక్ స్వేచ్ఛను గ్యారంటీ చేస్తుంది. గ్రీన్ కార్డు కలిగివున్న వాళ్ళకి ఇది వర్తిస్తుందా అన్న సందేహం ఉండొచ్చు. కాని ఈ రోజు గ్రీన్ కార్డు కలిగినవారి స్వేచ్ఛను నిరాకరించగలిగిన ప్రభుత్వం రేపు అమెరికన్ పౌరులకు కూడా నిరాకరించదన్న గ్యారంటీ ఏముంది? వాళ్ళు కూడా "అమెరికా వ్యతిరేకులతో" చేతులు కలుపుతున్నారన్న సాకుతో శిక్షార్హులుగా పరిగణించబడతారు కదా? 1960–70 దశకాల్లో అమెరికన్ యూనివర్సిటీల్లో వాతావరణం ఏవిధంగా ఉండేదో, దానితో పోల్చి ప్రస్తుత వాతావరణాన్ని పరిశీలిద్దాం. అమెరికాలోను, ఇతర దేశాల్లోను యూనివర్సిటీల్లో వియత్నాం మీద అమెరికా సాగిస్తూండిన యుద్ధానికి వ్యతిరేకంగా భారీ నిరసనలు తలెత్తాయి. ఎక్కడ చదువుకుంటున్న విదేశాల విద్యార్థులు అక్కడ యూనివర్సిటీల్లో జరిగిన నిరసన ఉద్యమాల్లో పాల్గొన్నారు. ఆ విదేశీ విద్యార్థులను ప్రత్యేకించి లక్ష్యం చేసుకుని బెదిరించినదీ లేదు, నిర్బంధించినదీ లేదు. మరి అప్పటికి, ఇప్పటికి వచ్చిన తేడా ఏమిటి? ఎందుకు ఇప్పుడు ఈ విధంగా విదేశీ విద్యార్థులను భయోత్పాతానికి గురిచేస్తున్నారు? సామ్రాజ్యవాదం స్వభావంలో మార్పు వచ్చినదేమీ లేదు. అప్పుడెంత నిర్దాక్షిణ్యంగా సామ్రాజ్యవాదం ఉండేదో, ఇప్పుడూ అంతే నిర్దాక్షిణ్యంగా ఉంది. రెండవ ప్రపంచ యుద్ధంలో బలహీన పడిన సామ్రాజ్యవాదం ఆ తర్వాత కాలంలో కోలుకుని మళ్ళీ పుంజుకుంది. వియత్నాం యుద్ధంలో అమెరికా ఓడిపోయినా, సామ్రాజ్యవాదం మొత్తంగా చూసినప్పుడు తన బలాన్ని కూడగట్టుకోగలిగింది. ఒక పక్క సోవియట్ యూనియన్ నుండి సామ్రాజ్యవాదానికి తీవ్రమైన సవాలు ఎదురౌతూనే వుండేది. అయినా, ఆ సవాలును తాను తట్టుకోగలను అన్న ధీమా సంపాదించుకుంది సామ్రాజ్యవాదం. అప్పటి వైరుధ్యాలను తాను ఎదుర్కొని తనకు అనుగుణంగా మలుచుకోగలదన్న ధీమా అమెరికన్ సామ్రాజ్యవాదానికి ఉండేదని పాల్ బేరన్, పాల్ ఎం స్వీజీ, హెర్బర్ట్ మార్కస్ వంటి మార్క్సిస్టు మేధావులు భావించారు. అప్పటి పరిస్థితికి ఇప్పటి పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంది. అమెరికన్ సామ్రాజ్యవాదం, దానితోబాటు మొత్తం సామ్రాజ్యవాద శిబిరం ఒక సంక్షోభంలో పూర్తిగా దిగబడిపోయివుంది. ఈ పరిస్థితుల్లో తనకు వ్యతిరేకంగా ఎవరు వ్యవహరించినా, వారందరినీ ఎలాగైనా వదిలించుకోవాలనే యావ ఈ సంక్షోభ కారణంగానే సామ్రాజ్యవాదానికి పట్టుకుంది. నిండిపోయి వున్నాయని, వారందరినీ వదిలించుకోవాలని ట్రంప్ ప్రభుత్వం బహిరంగంగానే ప్రకటించింది.

# లోటు పాట్లు ఉంటే స్కానింగ్ సెంటర్లు సీజు

**7 ప్రైవేటు ఆసుపత్రులను పరిశీలించిన బహుళ సభ్య కమిటీ**


**లోటుపాట్లు గుర్తించి కొన్నింటికి నోటీసులు**






**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని 7 ప్రైవేట్ ఆసుపత్రులలో జిల్లా వైద్యారోగ్య శాఖాధికారి డాక్టర్ పుట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం పిసిపిఎన్డిటీ యాక్ట్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగాబహుళ సభ్య కమిటీ రిజిస్ట్రేషన్, రేడియాలజిస్టు, పాతలాజిస్ట్, ఆసుపత్రి లైసెన్స్ రెన్యువల్, అగ్నిమాపక పరికరాలు, ధరల పట్టిక, డాక్టర్ల విద్యార్హతలు ఉన్నాయా లేవా అని పరిశీలించారు. కొన్ని లోటు పాట్లను గుర్తించి తగు సూచనలు ఇచ్చి నోటీసులు ఇచ్చారు. లోటుపాట్లు పునరావృతం అయినచో స్కానింగ్ సెంటర్లను సీజ్ చేయడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పిఓ డాక్టర్ అరుంధతి,డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి,నల్లగొండ సీహెచ్ఓ నర్సింహా,సిహెచ్ఓ మోతీలాల్,హెచ్ఇఓ ప్రభాకర్, డిఇఓ రమేశ్, హెల్త్ అస్సిస్టెంట్స్ పాల్గొన్నారు.



# ఉగ్రవాదం అణచివేతలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ

**సైన్యం నిర్ణయం మేరకు ఆపరేషన్ నిర్వహణ**

**భారత సైన్యం శక్తి సామర్థ్యాలపై అపార నమ్మకం**

**ఉన్నతస్థాయి సమీక్షలో ప్రధాని మోడీ విస్పష్ట ప్రకటన**

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

ఉగ్రవాదాన్ని అణిచివేసే విషయంలో సైనిక దళాలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నట్టు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. ఆపరేషన్ నిర్వహణ, సమయం, తేదీ, టార్గెట్‌లను సైన్యమే నిర్ణయిస్తుందని, భారత దళాల సామర్థ్యంపై తమకు పూర్తి విశ్వాసం ఉందని చెప్పారు. పహల్గాం దాడి అనంతర పరిణామాలు, భద్రత, సన్నద్ధతపై ప్రధానమంత్రి తన నివాసంలో మంగళవారం సాయంత్రం కీలక సమావేశం నిర్వహించారు. సుమారు గంటన్నర సేపు ఈ సమావేశం జరిగింది. పహల్‌గామ్‌లో ఉగ్రవాదులు దారుణ మారణహోమానికి పాల్పడి వారం రోజులు పూర్తయింది. ఈ ఘటనలో 26 మంది పర్యాటకులు మృత్యువాత పడ్డారు. ఈ దాడి తర్వాత కేంద్రం పాకిస్థాన్‌కు బుద్ధి వచ్చేలా పలు నిర్ణయాలు తీసుకుంటోంది. తాజాగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసంలో ఉన్నతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మోదీ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు దృఢచిత్తంతో ఉన్నమని ప్రధాని తెలిపారు. ఉగ్రవాదాన్ని అణిచివేయడం జాతీయ సంకల్పం అని ఆయన అన్నారు. సాయుధ దళాల సామర్థ్యంపై పూర్తి విశ్వాసం ఉందని ఆయన తెలిపారు. తీవ్రవాదం అణిచివేయడంలో, అందుకు తగిన కార్యాచరణ రూపొందించుకోవడంలో సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నామని పేర్కొన్నారు. ఎప్పుడు, ఎలా స్పందించాలో నిర్ణయం తీసుకొనే స్వేచ్ఛ పూర్తిగా సైన్యానిదే అని ఆయన స్పష్టం చేశారు. ప్రధాని అధ్యక్షతన ఈ సమావేశం దాదాపు గంటన్నరపాటు– కొనసాగింది. ఈ సమావేశంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, సిడిఎస్ జనరల్ అనిల్ చౌహాన్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ ధోబాల్ పాటు– వివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని అణచివేయాలనేదే దేశ సంకల్పమని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ సహా త్రివిధ దళాల అధిపతులతో ఉన్నత స్థాయి సమావేశం సందర్భంగా ప్రధాని మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి అనంతరం దేశంలో అంతర్గత భద్రత, సరిహద్దులో నెలకొన్న పరిస్థితులపై ప్రధాని మోదీ తన నివాసంలో కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాకిస్థాన్‌ను ప్రస్తావించిన ప్రధాని మోదీ.. ఉగ్రవాదులు, వారిని పెంచి పోషిస్తున్న వారిని పాతాళంలో తొక్కేస్తామని స్పష్టం చేసినట్లు– తెలుస్తోంది. అంతేకాదు, వారి ఊహకందని రీతిలో చర్యలు ఉంటాయని చెప్పినట్లు సమాచారం. పహల్గాం ఉగ్రఘటనకు ప్రతీకార దాడులు తప్పవని ఊహాగానాలు వ్యక్తమవుతున్న వేళ ప్రధాని మోదీ మాటలు వీటికి మరింత బలాన్ని చేకూరుస్తున్నాయి. మరోవైపు భద్రతారంగ కేబినెట్ కమిటీ బుధవారం సమావేశం కానుంది. వారం రోజుల వ్యవధిలో భేటీ– కానుండటం రెండోసారి. అనంతరం మోదీ నేతృత్వంలో రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశం కానుందని సమాచారం. ఇందులో సీసీఎస్‌లోని ఐదుగురు సభ్యులతో పాటు– రవాణా, ఆరోగ్య, వ్యవసాయ, రైల్వే మంత్రులు ఉన్నారు. ఇలా కీలక భేటీ–లు జరిగే ఒకరోజు ముందే త్రివిధ దళాల అధిపతులతో ప్రధాని మోదీ సమావేశం ఏర్పాటు– చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇదిలా ఉంటే, 2016లో ఉరిలో ఉగ్రదాడి తర్వాత నియంత్రణ రేఖ వెంబడి భారత సైన్యం మెరుపుదాడులు చేసింది. అనంతరం 2019లో సీఆర్పీఎఫ్ బలగాలే లక్ష్యంగా పుల్వామాలో జరిగిన దాడి అనంతరం భారత సైన్యం సర్జికల్ స్ట్రయిక్స్ చేపట్టిన సంగతి తెలిసిందే.

# బిజెపి, కాంగ్రెస్ కుమ్మక్కు రాజకీయాలు

**కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికలో అవినీతి ప్రస్తావన లేదు**

**ఉత్తమ్ వ్యాఖ్యలను ఖండించిన మాజీమంత్రి హరీష రావు**

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ ఇచ్చిన నివేదిక మీద నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్ మాట్లాడినవన్నీ అబద్ధాలేనని భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు ఆరోపించారు. మేడిగడ్డలో అవినీతి జరిగిందని ఎన్డీఎస్ఏ ఎక్కడా చెప్పలేదన్నారు. రాష్ట్రమంతటా బీఆర్ఎస్ రజతోత్సవ సభ, కేసీఆర్ ప్రసంగంపై చర్చ జరుగుతోందనే అక్కసుతో ప్రజల దృష్టి మళ్లించేందుకు ప్రయత్నిస్తున్నారని దుయ్యబట్టారు. ఎన్డీఎస్ఏ ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగామారిందని హరీశ్‌రావు ఆక్షేపించారు. కాళేశ్వరంపై ఎన్డీఎస్ఏ నివేదికపై మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ఇచ్చిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌పై హరీశ్‌రావు స్పందించారు. ఈ సందర్భంగా పలువురు నేతలతో కలిసి ఆయన తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించింది. కొడంగల్ నారాయణపేట ఎత్తిపోతలకు డీపీఆర్ ఉందా? డీపీఆర్ లేకుండానే కొడంగల్ ఎత్తిపోతల పనులు ప్రారంభించారు. పోలవరంలో డయాఫ్రమ్ వాల్ కొట్టు–కుపోతే ఎన్డీఎస్ఏ ఎందుకు మాట్లాడలేదు? పోలవరానికి ఎందుకు పోలేదు? ఎందుకు నివేదిక ఇవ్వలేదు? ఎన్డీఎస్ఏ అనేది ఎన్డీయే ప్రభుత్వ జేబు సంస్థగా మారింది. కాంగ్రెస్, భాజపా కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నాయని విమర్శించారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY


# ఆట



## వైభవ్ ఖాతాలో పలు ప్రపంచ రికార్డులు

జరాత్ టైటాన్స్ పై మెరుపు సెంచరీ సాధించిన రాజస్థాన్ రాయల్స్ టీనేజర్ వైభవ్ సూర్యవంశీ (38 బంతుల్లో 101, 7 ఫోర్లు, 11 సిక్సర్లు) పలు ప్రపంచ రికార్డులను బద్దలు కొట్టాడు. టీ20 ఫార్మాట్లో అత్యంత పిన్న వయసులో సెంచరీ చేసిన ప్లేయర్ గా నిలిచాడు. గుజరాత్ పై 14 ఏళ్ల 32 రోజుల వయసులో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో ఇండియాకే చెందిన విజయ్ జోల్ (18 ఏళ్ల 118 రోజులు) పేరిట ఉన్న రికార్డును తిరగ రాశాడు. సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 టోర్నీలో భాగంగా మహారాష్ట్ర తరపున విజయ్ ఈ సెంచరీని సాధించాడు. భారీ తేడాతో ఈ రికార్డును వైభవ్ కొల్లగొట్టడం విశేషం. దాదాపు 4 ఏళ్ల 86 రోజుల తేడాతో ఈ రికార్డ్నును తన కైవసం చేసుకున్నాడు. అలాగే ఐపీఎల్లో అత్యంత వేగంగా సెంచరీ చేసిన ఇండియన్ ప్లేయర్ గాను వైభవ్ రికార్డులకెక్కాడు. కేవలం 35 బంతుల్లో సెంచరీ చేసిన వైభవ్.. గతంలో యూసుఫ్ పఠాన్ (37 బాల్స్) ముంబై ఇండియన్స్ పై చేసిన రికార్డును తిరగ రాశాడు. ఓవరాల్ గా ఈ అత్యంత ఫాస్టెస్ట్ సెంచరీ రికార్డు క్రిస్ గేల్ పేరిట ఉంది. ఇక ఐపీఎల్లో అత్యంత పిన్న వయస్కులో సెంచరీ చేసిన రికార్డును కూడా వైభవ్ తన ఖాతాలో వేసుకున్నాడు. గతంలో ఈ రికార్డు మనీశ్ పాండే (19 ఏళ్ల 253 రోజులు) పేరిట ఉండేది. తాజా ప్రదర్శనతో ఈ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. అలాగే టీ20ల్లో ఫిఫ్టీ చేసిన యంగెస్ట్ ప్లేయర్ గాను రికార్డులకెక్కాడు. గతంలో ఈ రికార్డు అఫ్గానిస్థాన్ మాజీ కెప్టెన్ మహ్మద్ నబీ కుమారుడు మసన్ ఐసాకిల్ పేరిట ఉండేది. తను 15 ఏళ్ల 360 రోజుల వయసులో ఆఫ్ఘాన్ లోకల్ లీగ్ అయిన స్పాగీజా లీగ్ లో ఈ రికార్డును నమోదు చేశాడు. ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన సూర్యవంశీ.. ఇన్నింగ్స్ నాలుగో ఓవర్లో ఒక్కసారిగా టాప్ గేర్ లోకి వెళ్లాడు. వెటరన్ ఇషాంత్ శర్మ బౌలింగ్ లో ఏకంగా 28 పరుగులు సాధించాడు. ఇందులో మూడు సిక్సర్లు, 2 ఫోర్లు ఉండటం విశేషం. ఇక ఆ 10వ ఓవర్ వేసిన అరంగేట్ర ఆటగాడు కరీం జనత్ వేసిన ఓవర్లో ఏకంగా 30 పరుగులు పిండుకున్నాడు. ఇక 35 బంతుల్లో సెంచరీ చేశాక ఆఖరికి ప్రసిధ్ కృష్ణకు వికెట్ సమర్పించుకున్నాడు. మొత్తం మీద ఈ మ్యాచ్ ద్వారా రాయల్స్ తిరిగి విజయాల బాట పట్టింది. టాస్ ఓడి ఫస్ట్ బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్లకు 209 పరుగులు చేసింది. శుభమాన్ గిల్ కెప్టెన్ ఇన్నింగ్స్ (50 బంతుల్లో 84, 5 ఫోర్లు, 4 సిక్సర్లు) తో టాప్ స్కోరర్ గా నిలిచాడు. మహీషా తీక్షణకు రెండు వికెట్లు దక్కాయి.

# వైభవ్ కు ద్రావిడ్, లక్ష్మణ్ తోడ్పాడు



**అక్షిత ప్రతినిధి :**

అతి పిన్న వయసులో ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇవ్వడం తోనే రికార్డుల వేట మొదలుపెట్టాడు రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశి. గుజరాత్ టైటాన్స్‌తో సోమవారం జరిగిన మ్యాచ్ లో రాజస్థాన్ రాయల్స్ బ్యాటర్ వైభవ్ 101 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 35 బంతుల్లోనే అద్భుత శతకం సాధించి ఔరా అనిపించాడు. వైభవ్ సూర్యవంశీ ఇంతటి పేరు సాధించడం, గుర్తింపు దక్కించుకోవడంలో ఇద్దరి కృషి దాగి ఉంది. వైభవ్ విజయం వెనుక రాజస్థాన్ రాయల్స్ జట్టు హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్, సన్ రైజర్స్ మెంటార్ వీవీఎస్ లక్ష్మణ్ తోడ్పాడు ఉంది. %ఖూా%లో డెబ్యూ మ్యాచ్‌లోనే వైభవ్ సూర్యవంశి సిక్స్ తో కెరీర్ మొదలుపెట్టాడు. విధ్వంసక ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాడు. మొన్న అరంగేట్రంలో తొలి బంతికే సిక్స్ కొట్టిన చిచ్చరపిడుగు 34 పరుగులు చేసి ఔటయ్యాడు. అంతకుముందు అండర్-19 టోర్నమెంట్‌లో అవకాశం దక్కిన సమయంలో తొలి మ్యాచ్ అనంతరం ఆనంద భాష్పాలు రాల్చాడు. వైభవ్ సూర్యవంశీ టాలెంట్ మొదట గుర్తించింది వీవీఎస్ లక్ష్మణ్. .అండర్-19 వన్డే ఛాలెంజర్ టోర్నమెంట్‌లో ఇండియా %దీ% జట్టు తరఫున ఆడుతూ 36 పరుగులు చేసి వైభవ్ సూర్యవంశీ ఔటయ్యాక భావోద్వేగానికి లోనయ్యాడు, డ్రెస్సింగ్ రూమ్‌లో కన్నీళ్లు పెట్టుకున్నాడు. ఆ సమయంలో వీవీఎస్ లక్ష్మణ్ యువ సంచలనం వైభవ్ ను కలిసి మాట్లాడాడు. క్రికెటర్ ఎలా ఉండాలి, అతడి నుంచి జట్టు ఏం కోరుకుంటుందో చెప్పాడు. వైభవ్ కోచ్ మనోజ్ ఓజా స్పోర్ట్‌స్టార్‌తో ఇలా ఉన్నారు. వైభవ్ ఆ మ్యాచ్‌లో వైభవ్ 36 పరుగులకు ఔట్ అయ్యాడు. డ్రెస్సింగ్ రూమ్‌లో ఏడుస్తున్నప్పుడు వీవీఎస్ లక్ష్మణ్ అతన్ని చూసి ఓదార్చాడు. మేం కేవలం పరుగులు చేయడం మాత్రమే కాదు, దీర్ఘకాలం ఆడే నైపుణ్యం ఉన్న ఆటగాళ్ల గురించి నిత్యం అన్వేషిస్తుంటాం అని చెప్పాడు. మంచి నైపుణ్యం ఉందని, సామర్థ్యాన్ని మెరుగు పరుగుకోవాలని సూచించాడు. త్వరలోనే %దీజజ×% నుంచి సీనియర్ జట్టుకు అవకాశం లభిస్తుందని వైభవ్ కు కాన్ఫిడెన్స్ ఇచ్చాడు. అండర్ 19 ఆడే టైంలో వైభవ్ వయసు కేవలం 13ఏళ్లే. దాంతో నెక్స్ట్ లెవల్ కి వెళ్లటానికి ఇబ్బందులు ఎదురువుతుంటే అప్పుడు నేషనల్ క్రికెట్ అకాడమీ ఛైర్మన్ లక్ష్మణ్ దృష్టికి తీసుకువెళ్లారు కోచ్ బ్రజేష్ ఝా. అదే అతడికి టర్నింగ్ పాయింట్ అయింది. రాజస్థాన్ రాయల్స్ హెడ్ కోచ్ రాహుల్ ద్రావిడ్‌కు బాలుడు వైభవ్ సూర్యవంశి పేరును వీవీఎస్ లక్ష్మణ్ సిఫార్సు చేశాడు. మంచి టాలెంటెడ్ అని, సానపెడితే మరింత ఎదుగుతాడని.. అవకాశం ఇవ్వాలని సూచించాడు. లక్ష్మణ్ మాటలను పరిగణనలోకి తీసుకున్న ద్రావిడ్.. వైభవ్ సూర్యవంశీ మ్యాచ్ వీడియోలు, షాట్ సెలక్షన్ గమనించారు. గత ఏడాది చివర్లో జరిగిన ఐపీఎల్ మెగా వేలంలో వైభవ్ సూర్యవంశీని రాజస్తాన్ రాయల్స్ కొనుగోలు చేయడానికి ఒప్పించాడు. వైభవ్ ప్రారంభ మ్యాచ్‌లలో ఆడలేదు, అతనికి మొదటి అవకాశం ఎప్పుడిస్తారు అనే దానిపై ద్రవిడ్ స్పందించాడు. "వైభవ్ మ్యాచ్ ఆడటం లేదు కానీ, మ్యాచ్ కోసం మంచి శిక్షణ తీసుకుంటున్నాడు. టాలెంట్ ఉన్న క్రికెటర్ గా ఎదుగుతాడు. పెద్ద క్రికెట్ వాతావరణానికి అలవాటు పడుతున్నాడు. అతడికి మరికొంత సమయం ఇస్తున్నాం. త్వరలోనే వైభవ్ మ్యాచ్ ఆడతాడని ద్రావిడ్ ఇటీవల చెప్పారు. సరైన సమయం చూసి అతడ్ని ప్లేయింగ్ 11కి సెలక్ట్ చేస్తాం. ఈ విషయంలో మాకు ఏ భయం, సందేహం లేదు. టీం కోసం ఎలా ఆడాలి, పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలని ద్రావిడ్ నుంచి శిక్షణ తీసుకున్న వైభవ్ రాజస్థాన్ టీం తనకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నాడు. 14 ఏళ్ల యువ బ్యాటర్ వైభవ్ సూర్యవంశీని రాజస్థాన్ రాయల్స్ 1.1 కోట్ల రూపాయలకు వేలంలో తీసుకుంది. ఇటీవల తుది జట్టులో ఛాన్స్ కాగా, టోర్నమెంట్‌లో ఆడిన 3 మ్యాచ్‌లలో మొత్తం 151 పరుగులు చేశాడు. %ఖూా% చరిత్రలో అత్యంత వేగంగా శతకం చేసిన రెండో బ్యాటర్ గా, భారత్ నుంచి ఫాస్టెస్ట్ సెంచరీ బాదిన బ్యాటర్‌గా నిలిచాడు. సోమవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన మ్యాచ్ లో భారీ టార్గెట్ ముందున్నా కేవలం 35 బంతుల్లో శతకం సాధించి ఔరా అనిపించాడు.



# అప్పు పుట్టలేదు..

## దేశంలో మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌కు కష్టాలు

## ప్రతీ ముగ్గురిలో ఒకరికి దొరకని రుణ లభ్యత

## ఫలితం లేని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలు

## బీడబ్ల్యూఏఐ-2025 రిపోర్టులో వెల్లడి

ఆ రంగం.. ఈ రంగం.. అన్న తేడా లేకుండా సత్తా చాటుతున్న స్త్రీలను ఆర్థిక ఇబ్బందులు మాత్రం వీడటం లేదు. మహిళా అభ్యున్నతి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు ఏమాత్రం ఫలితాన్నివ్వలేకపోతున్నాయి. పథకాలు నిష్ప్రయోజనంగా మారుతున్నాయి. ఈ ఏడాదికిగాను ట్రైడ్ పేరిట బీడబ్ల్యూఏఐ విడుదల చేసిన ఓ నివేదిక.. దేశంలో మహిళా ఆంత్రప్రెన్యూర్స్ కష్టాలను ఏకరవుపెట్టింది. ప్రస్తుత విధానాల్లో మార్పుల ప్రాధాన్యతను చాటింది.

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

మహిళా సాధికారతే మా లక్ష్యం అంటూ గద్దెనెక్కిన పాలకులు.. అధికారంలోకి రాగానే ఆ విషయాన్నే మర్చిపోతున్నారు. దేశంలో మహిళా ఆంత్రప్రెన్యూర్స్ ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లే ఇందుకు సజీవ సాక్ష్యం. ఏ బ్యాంకుకు వెళ్లినా.. మరే ఆర్థిక సంస్థను సంప్రదించినా చిన్నచూపే. ప్రభుత్వ పథకాలు సైతం ఎందుకూ పనికిరాకుండాపోతుండటం గమనార్హం. ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాలు, ఇతర పట్టణాల్లో చిన్నచిన్న వ్యాపారాలు, సంస్థలను నిర్వహిస్తున్న మహిళలకు ఆసరానే కరువైందని ఈ ఏడాదికిగాను వ్యాపార నిర్వహణ వేదిక ట్రైడ్ ద్వారా భారత్ వుమెన్ అస్పిరేషన్ ఇండెక్స్ (బీడబ్ల్యూఏఐ) సోమవారం విడుదల చేసిన నివేదిక చెప్తున్నది.

### అడుగడుగునా సవాళ్లే

తాజా సర్వే ప్రకారం దేశంలోని మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌లో ప్రతీ ముగ్గురిలో ఒకరికి అప్పు పుట్టట్లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న పథకాల ప్రయోజనాలూ అందడం లేదు. దీంతో తమ ఆలోచనలు, వ్యాపార-పారిశ్రామికాభివృద్ధికి అవసరమయ్యే ప్రత్యేక రుణ సదుపాయాలను ఏర్పాటు చేయాలని మహిళలంతా కోరుతున్నారు. సాంకేతికంగా, నైపుణ్యాలపరంగా తమకు మద్దతిస్తే అద్భుత ఫలితాలను సాధిస్తామన్న ధీమాను కూడా వారు వ్యక్తం చేస్తున్నారు. సరైన మార్గదర్శకత్వం, సహకారం ఉంటే మహిళలు వారి లక్ష్యాలను వేగంగా చేరుకుంటారన్న అభిప్రాయాలు సర్వేలో వ్యక్తమవుతున్నాయి. నారీశక్తి తదితర పథకాల లక్ష్యం కూడా నెరవేరుతుందని అంటున్నారు.

### మార్పు అవసరం

మహిళలపట్ల బ్యాంకర్లు, ఇతర రుణదాతల్లో నెలకొన్న అపనమ్మకం పోవాల్సిన అవసరం ఉందని ఈ సర్వే అభిప్రాయపడింది. పురుషులకు సులువుగా మంజూరవుతున్న రుణాల్లో.. స్త్రీల విషయానికొచ్చేసరికి అనేక ఆంక్షలుంటున్నాయని ఈ రిపోర్టు చెప్తున్నది. కాబట్టి ఈ పక్షపాత ధోరణి పోవాలని, ఇప్పుడున్న విధానాల్లో సవరణలు చేయాలని, మహిళలకు అన్నివిధాలా ప్రోత్సహించే పాలసీలు తేవాలని నిపుణులు సూచిస్తున్నారు. పూచీకత్తులేని సూక్ష్మ రుణాలిచ్చి ఆర్థికంగా, నైపుణ్యాలను పెంచి సమర్థవంతంగా మహిళా ఆంత్రప్రెన్యూర్స్‌ను తయారు చేయాలని ఎక్స్‌పర్ట్స్ సలహా ఇస్తున్నారు. కాగా, తమ రెండో ఎడిషన్ కోసం దేశవ్యాప్తంగా నాన్-మెట్రో నగరాల్లో 18-55 ఏండ్ల మధ్య వయసున్న 1,300 మందికిపైగా మహిళా ఆంత్రప్రెన్యూర్స్ అభిప్రాయాలను సేకరించి ఈ నివేదికను బీడబ్ల్యూఏఐ సిద్ధం చేసింది. ఉద్యోగాలు కావాలి బీ కొలువుల కోసం మహిళలు, ఫ్రెషర్స్ నుంచి డిమాండ్ దేశంలో ఉద్యోగాల కోసం మహిళలు, ఫ్రెషర్స్ నుంచి భారీగా డిమాండ్ కనిపిస్తున్నది. ఈ ఏడాది తొలి త్రైమాసికం (జనవరి-మార్చి)లో వీరి నుంచే ఎక్కువగా ఉద్యోగ దరఖాస్తులున్నట్టు ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ వేదిక 'అప్నా' సోమవారం తెలిపింది. అప్నా తాజా నివేదిక 'ఇండియా ఎట్ వర్క్-క్యూ1 2025'లో ఈ జనవరి-మార్చిలో కొలువుల కోసం ఏకంగా 1.81 కోట్ల అప్లికేషన్లు పెట్టుకున్నారని తేలింది. ఇది.. నిరుడు ఇదే వ్యవధితో పోల్చితే 30 శాతం ఎక్కువన్నది. ముఖ్యంగా మహిళల నుంచి 62 లక్షలకుపైగా ఉద్యోగ దరఖాస్తులు వచ్చాయని, గతంతో చూస్తే 23 శాతం అధికమని పేర్కొన్నది. అలాగే ఫ్రెషర్స్ నుంచి 66 లక్షల అప్లికేషన్స్ ఉన్నాయని, 46 శాతం పెరిగాయని వివరించింది.

### టెక్ హైరింగ్‌లో వరంగల్..

ఏఐ/ఎంఎల్, సైబర్ సెక్యూరిటీ, బిజినెస్ ఇంటిలిజెన్స్, డాటా సెంటర్స్ రంగాల్లో పనిచేసేందుకు స్పెషలైజ్డ్ ప్రొఫెషనల్స్‌కు గిరాకీ ఉందని తాజా రిపోర్టులో తేలింది. ఈ క్రమంలోనే ఇండోర్, జైపూర్, లక్నో, రాజ్‌కోట్, వరంగల్ నగరాల్లో టెక్ హైరింగ్ బాగా జరుగుతున్నదని పేర్కొన్నది. ఢిల్లీ-ఎన్‌సీఆర్, బెంగళూరు, ముంబై నగరాలు ఈ విషయంలో ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తున్నా.. వరంగల్ వంటి నగరాలు వాటికి కొత్త ప్రత్యామ్నాయాలుగా ఎదగడం గమనార్హం.

### కేసీఆర్ దూరదృష్టితో..

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక తొలి సీఎం కేసీఆర్ దూరదృష్టితో అభివృద్ధిని వరంగల్ వంటి ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరింపజేయడం కలిసొచ్చింది. దీంతో స్వరాష్ట్రంలో అభివృద్ధి అంతటా వ్యాపించింది. ఐటీ, తయారీ, ఆటో తదితర కంపెనీలు ఇతర నగరాల్లోనూ ఏర్పాటయ్యాయి. ప్రధానంగా రాష్ట్ర రెండో ఐటీ హబ్‌గా వరంగల్ అవతరించింది. అక్కడ టెక్నాలజీ నిపుణులకు ఉద్యోగావకాశాలూ పెరుగుతున్నాయి.

### తాజా నివేదికే నిదర్శనం.

దేశంలోని మహిళా ఔత్సాహిక వ్యాపార, పారిశ్రామికవేత్తల్లో ఎక్కువమంది సూక్ష్మ, చిన్న సంస్థలనే నడిపిస్తున్నారు. వారి ఆలోచనల్ని విస్తృతపర్చుకోవాలని భావిస్తున్నా సరైన సహకారం లభించడం లేదు. ఫైనాన్స్, డిజిటలైజేషన్‌లో మద్దతు కొరవడింది. ఇప్పటికీ పురుషుల జోక్యం లేనిదే మహిళల అభివృద్ధికి ఆస్కారం లేకుండాపోతున్నది.
-గుర్జోధ్‌పాల్ సింగ్, ట్రైడ్ ఇండి




www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

## 99 వేల దిగువకు పుత్తడి

**న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :**

రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం మళ్లీ అంతేవేగంతో తగ్గుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో డిమాండ్ బలహీనంగా ఉండటంతో దేశీయంగా ధరలు తగ్గుముఖం పట్టాయి. ఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.99 వేల దిగువకు పడిపోయింది. రూ.1,000 తగ్గిన పదిగ్రాముల ధర రూ.98,400కి దిగొచ్చింది. అంతకుముందు ఇది రూ.99,400గా ఉన్నది. బంగారంతోపాటు వెండి ధరలు కూడా తగ్గాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు నిలిచిపోవడంతో కిలో వెండి రూ.1,400 తగ్గి రూ.98,500కి దిగొచ్చింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర ఒక్కశాతం తగ్గి 3,291 డాలర్లకు, వెండి 33 డాల్ల వద్ద కొనసాగుతున్నది.



# కలెక్టరేట్ ముట్టడికి వెళ్లకుండా తిరుమలగిరి అశోక్ ముందస్తు అరెస్ట్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**



బీసీ విద్యార్థుల పెండింగ్ ఫీజు బకాయిలు 4,000 కోట్ల రూపాయలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య కలెక్టర్ కార్యాలయం ముట్టడికి పిలుపునివ్వడంతో వెళ్లకుండా మిర్యాలగూడలో బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ ని ఆయన నివాసంలో మిర్యాలగూడ టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. ఈ సందర్భంగా తిరుమలగిరి అశోక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్, ఫార్మసీ, మెడిసిన్, డిగ్రీ, పీజీ కోర్సులు చదివే విద్యార్థులకు ప్రభుత్వం ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్స్ విడుదల చేయకపోవడంతో కళాశాల యాజమాన్యాలు విద్యార్థుల సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదని ఆయన అన్నారు. బడుగు, బలహీన వర్గాల పేద విద్యార్థులు ప్రభుత్వంపై ఆధారపడి చదువుతున్న సందర్భంలో ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నందుకు నిరసనగా నేడు బిసి సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ల ముట్టడికి వెళ్లకుండా పోలీసులతో అణచివేత కుట్రకు ప్రభుత్వం పూనుకోవడం బాధాకరమన్నారు. విద్యార్థులకు జరుగుతున్న అన్యాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి విద్యార్థుల సమస్యను పరిష్కరించే దిశగా ప్రభుత్వం అడుగులేయాలని ఆయన అన్నారు.

# ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ కొడంగల్ లో ర్యాలీ

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**



జమ్ము కశ్మీర్ లోని పహల్గామ్ లో ఉగ్రవాదుల దాడి బాధాకరం అని,ఉగ్ర దాడిని ముక్త కంఠంతో ఖండిస్తున్నామని సిపిఐ నాయకులు సురేష్, టిఆర్ఎస్ నాయకులు మాజీ కౌన్సిలర్ మధుసూదన్ యాదవ్, అంబేద్కర్ ప్రజా సంఘం నియోజకవర్గ అధ్యక్షులు రమేష్ బాబు లు అన్నారు. మంగళవారం కొడంగల్ పట్టణంలో సిపిఐ ఆధ్వర్యంలో జమ్మూ కాశ్మీర్ లో జరిగిన ఉగ్ర దాడిని నిరసిస్తూ దాడిలో మరణించిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ అంబేద్కర్ చౌరస్తా లో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాశ్మీర్ లోని ఉగ్రదాడిలో మరణించిన వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతున్నమని, దాడిలో మరణించిన వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ఉగ్ర దాడులతో చాలా దేశాలు ఇబ్బందులు పడుతున్నయని, ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే ఏ దేశం కూడా మనగడ సాధించ లేదన్నారు, ఈ ఘటనను హేయమైన చర్యగా అభివర్ణించిన ఇటువంటి కిరాతక చర్యలు భారత ప్రజల సమైక్యతను,ధైర్యాన్ని ఎన్నటికీ దెబ్బతీయలేవుఅని,ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా జాతి మొత్తం ఏకం కావలసిన సమయం ఆసన్నమైందని అన్నారు. ఈ దాడి చేసిన ఉగ్రవాదులను గుర్తించి వారిని వారి సంస్థను మట్టుబెట్టాలని పేర్కొన్నారు. ఈ దాడికి బాధ్యత వహిస్తున్న ఉగ్రవాద సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, కేంద్రం ఎటువంటి సంకోచం లేకుండా కఠినంగా వ్యవహరించాలనీ కోరుతు,మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చిన్న నందిగామ సాయిలు. షాకీర్. ఆశ్వక్. మాసాని వెంకటయ్య.హకీం.బాబ్యా నాయక్. తదితరులు పాల్గొన్నారు.

# రైతు కు అందని పైసలు...



**నంగునూరు అక్షిత ప్రతినిధి:**

యాసంగి పంటకు రైతులు నానా కష్టాలు పడుతున్నారు మొన్నటి వరకు వడగండ్ల వర్షానికి నంగునూరు మండలంలో వడ్ల నష్టం జరిగింది. మిగిలింది కోసి ప్రభుత్వ వడ్ల కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే వారాలు గడుస్తున్న ఇప్పటివరకు రైతు అకౌంట్లో పైసలు పడతలేవని రైతులు తమ ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. పోయిన వానకాలం ఓటీపీ చెప్పిన రెండు రోజులలో అకౌంట్లలో పైసలు పడ్డాయి ఇప్పుడు ఓటిపి చెప్పి వారాలు గడుస్తున్నా అకౌంట్లో పైసలు పడతలేవు జరా పట్టించుకోండి ప్రభుత్వం రైతుల పక్షాన ఆలోచించాలని తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వివిధ గ్రామాల రైతులు.

# రైతుల కష్టాల నుండి విముక్తి కల్పించాడానికే భూ భారతి చట్టం

**- భూ సమస్యలకు ఇకపై రైతులు కార్యాలయాల చుట్టూ తిరగక్కరలేదు.**
**- సమయం వృధా కాదు ఆర్థిక భారం ఉండదు**
**- భూ సమస్యలకు ఇకపై మీ గ్రామాలకు వచ్చి అధికారులు వస్తారు**
**- జిల్లా కలెక్టర్ హనుమంతరావు**
**- దేశానికే రోల్ మోడల్ గా భూ భారతి( ఆర్ ఓ ఆర్) చట్టం రూపొందించిందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం**

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**





భూ భారతి చట్టం రైతులను కష్టాల నుండి విముక్తి ఏర్పాటు చేశారని అన్నారు. మంగళవారం నాడు రామన్నపేట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భూ భారతి అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వీరారెడ్డి తో కలిసి భూభారతి అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం మాట్లాడుతూ భూ సమస్యలకు పరిష్కారానికి భూభారతి చట్టం ఒక అద్భుతమైన అస్త్రం అవుతుందన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి రైతు వద్దకే రెవెన్యూ అధికారులు వచ్చి రెవెన్యూ సదస్సులు పెట్టి తమ సమస్యలను పరిష్కరిస్తారని, ధరణిలో ఉన్న లోపాలను వెలికి తీసి ధరణి వల్ల పరిష్కారం కాని భూ సమస్య భూ భారతి చట్టం ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకున్న సాదాబైనామా కు మోక్షం కలుగుతుందని, ధరణిలో తప్పుగా నమోదైన వివరాలు సవరించుకునే విధంగా ప్రభుత్వం భూభారతి (ఆర్.ఓ.ఆర్.)చట్టం రూపొందించిందన్నారు. నిర్ణీత కాల వ్యవధి అనంతరం రిజిస్ట్రేషన్, మ్యూటేషన్ చేసే సమయంలో భూమికి సంబంధించిన సర్వే మ్యాప్ కూడా పాస్ పుస్తకాలలో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజా పాలన, ప్రజల అభిప్రాయాలకు అనుగుణంగా రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ సవరణ మార్పులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఏ ఒక్క రైతు కూడా నమ్ముకున్న, ఆధారపడి జీవిస్తున్న తనదైన భూమిని కోల్పోరాదని ప్రభుత్వం రైతన్నకు పెద్దపీట వేసి భూ భారతి చట్టాన్ని ఏర్పాటు చేశారన్నారు. భూమి ఉన్న ప్రతి రైతుకు భూమి హక్కుల కష్టాల కడగండ్లను తీర్చేలా ప్రభుత్వం కొత్త భూ హక్కుల చట్టం భూ భారతి ని (ఆర్ ఓ ఆర్ చట్టం) తీసుకొచ్చిందని, ఇక పై భూ సమస్యలు ఉండవని అన్నారు. ప్రభుత్వం రైతులకు ఉచిత న్యాయ సహాయం అందించడంతోపాటు భూ సమస్యల పరిష్కారానికి రెండంచల అప్పీల్ వ్యవస్థ భూభారతి చట్టంలో పెట్టడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ భూభారతి చట్టంతో అపరిష్కతంగా ఉన్న భూ సమస్యలు ఈ చట్టంతో పరిష్కారం అవుతాయన్నారు. జటిలమైన భూ సమస్యల పరిష్కారానికి కొత్తగా చట్టం తీసుకురావడం, భూ యజమానులకు సానుకూలంగా ఉందన్నారు. క్షేత్రస్థాయిలో తొలుత తహసిల్దార్ దరఖాస్తు స్వీకరించి పరిష్కారం కొరకు ఆర్డిఓ కు, ఆ స్థాయిలో కాకపోతే కలెక్టర్ కు పంపిస్తారని, అయినా న్యాయం చేకూరలేదంటే ట్రిబ్యునల్ ఉందన్నారు. పరిష్కారమే మార్గంగా పెట్టుకున్నామన్నారు. గతంలో పోల్చుకుంటే భూ రికార్డుల తప్పుల సవరణ, రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, వారసత్వం తదితర మార్గాల ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. సాదాబైనామా, క్రమబద్ధీకరణ ప్రక్రియను పారదర్శకంగా చేపట్టడానికి భూభారత చట్టంలో సరైన మార్గదర్శకాలు ఉన్నాయన్నారు. భూ భారతి (ఆర్ ఓ ఆర్ చట్టం ) పై ప్రతి రైతు అవగాహన కలిగి తమ భూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. భూ సమస్య ఉన్న ప్రతి పేద కుటుంబానికి భూ భారతి చట్టం ద్వారా న్యాయం జరుగుతుందని, రెవెన్యూ శాఖ సిబ్బంది రానున్న రోజుల్లో మీ గ్రామాలలోనే రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ భారతి చట్టం ద్వారా సులభతరంగా గ్రామాలలో భూ సమస్య దరఖాస్తులు స్వీకరించడమే కాకుండా సమస్య పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తారన్నారు. పేద ప్రజలు కోర్టుని ఆశ్రయించి ఆర్థికంగా నష్టపోకుండా ఉండేందుకు, ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఉండాలన్న ఉద్దేశ్యం తో ఉచితంగా ప్రభుత్వమే మీ తరుపున ఒక న్యాయవాదిని పెట్టి కోర్టులో న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందన్నారు. దీనికి ప్రతి ఒక్కరు ప్రభుత్వానికి అభినందనలు తెలపాల్సిన అవసరం ఉన్నదన్నారు. ఇకపై భూముల సర్వే నెంబర్లు నమోదు చేయడమే కాకుండా, సర్వేయర్ తో హద్దులు ఏర్పాటు చేయించి మ్యాపులతో సహా భూ రికార్డులలో నమోదు చేస్తూ, కంప్యూటరీకరణ చేస్తామని, భూ భద్రత కై ప్రతి సంవత్సరం డిసెంబర్ మాసంలో సంబంధిత భూ రికార్డులను భద్రపరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ బీమా నాయక్, వైస్ చైర్మన్ సిరిగిరెడ్డి మల్లారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహసిల్దార్ లాల్ బహదూర్, ఎంపిడిఓ భూక్యా యాకూబ్ నాయక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ లు శోభ, రాజేశ్వర్, సంబందిత అధికారులు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మేక అశోక్ రెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజీరెడ్డి, జినుకల ప్రభాకర్, పున్నా జగన్మోహన్, బత్తుల కృష్ణ గౌడ్, పూస బాలకిషన్, గుత్తా నర్సిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, కూనూరు సాయికుమార్ గౌడ్, గోదాసు పృథ్వీ రాజ్, ఎండీ.అక్రం, ఎండీ రేహన్, మాజీ ఎంపీటీసీ లు, మాజీ సర్పంచ్ లు, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధువు హేమ ను ఆశీర్వదించిన షేక్ సైదా వల్లపు దాసు కృష్ణ



**హుజూర్ నగర్ రూరల్ అక్షిత న్యూస్**

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణంలోని 19వ వార్డ్ శ్రీనగర్ కాలనీకి చెందిన రాయిరాల సుందరం కుమార్తె ప్రధానం వివాహ ఫంక్షన్ కార్యక్రమంలో హుజూర్ నగర్ నియోజకవర్గం మైనార్టీ ప్రెసిడెంట్ షైక్ సైదా మరియు గౌడ సొసైటీ ప్రెసిడెంట్ 19 వార్డ్ కాంటెస్టర్ కౌన్సిలర్ వల్లపు దాసు కృష్ణ గౌడ్ లు పాల్గొని నూతన వధువు రాయిరాల హేమ కు శుభాకాంక్షలు తెలియజేసారు ఈ కార్యక్రమం లో రాయిరాల చౌరి రాయిరాల నారయ్య విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ గారిని కలిసిన నియోజకవర్గ గౌడ సంఘ నాయకులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

సూర్యాపేట జిల్లా ఎస్పీ కొత్తపల్లి నరసింహని మర్యాదపూర్వకంగా కలిసిన తుంగతుర్తి నియోజకవర్గ గౌడ సంఘం నాయకులు తిరుమలగిరి జెడ్పిటిసి దూపటి అంజలి రవీందర్ గౌడ్, తిరుమలగిరి మున్సిపల్ కౌన్సిలర్ గిలకత్తుల ప్రియలత రాము గౌడ్, డాక్టర్ జలగం రామచంద్రన్ గౌడ్, అనంతుల శ్రీనివాస్ గౌడ్, ఖమ్మం పార్టీ జానయ్య గౌడ్ తో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపురి శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి సెంటర్ లో ఘనంగా. గ్రాడ్యువేషన్ సెలబ్రేషన్..



మేడ్చల్, అక్షిత బ్యూరో : ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ మేడ్చల్ బాచుపల్లి సెక్టర్ పరిధిలో అంగన్వాడి ప్రైమర్ అంగన్వాడి సెంటర్ నందు ఆరు సంవత్సరికి పిల్లలందరికి.గ్రాడ్యువేషన్ సెలబ్రేషన్.కార్యక్రమం బాచుపల్లి కమ్యూనిటీ హాల్లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ ప్రోగ్రాం లో యొక్క ఉద్దేశం మూడు సంవత్సర నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యతో ఆట పాటలు కలిగి ఉన్న పాఠశాలలోనే చేర్పాలి తల్లిదండ్రులు అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఐ సి డి ఎస్ అధికారి శారదా బాచుపల్లి సెక్టర్ సూపర్వైజర్ రేణుక మున్సిపల్ కమిషనర్ నిజాంపేట్ ఎంఈఓ ఎంఆర్ఓ అంగన్వాడి టీచర్లు ఆయా పిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు..

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఆసరా

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

**మిర్యాలగూడ, డిసెంబర్ 29 అక్షిత ప్రతినిధి :**

సీఎంఆర్ఎఫ్ పేదలకు అండ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్అర్ అన్నారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి ఆసరాగా ఉన్న సీఎంఆర్ఎఫ్ చెక్కును 25 వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ గోదాల జానకిరామ్రెడ్డి ఆధ్వర్యంలో వార్డుకు చెందిన కలీం పంపిణీ చేశారు. డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి చిలుకూరు బాలు పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రేపాల మధుసూధన్ పాల్గొన్నారు.



# తాళ్ళ వెంకటేశ్వర్లు - అశోక కుమారి దంపతుల ఔదార్యం

**నవ వధువులకు టీవీటీ ఫౌండేషన్ రూ.15 వేలు ఆర్థిక సహాయం**

**అక్షిత న్యూస్,వేములపల్లి:**

వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన లొండ సుకన్య -కృష్ణయ్య (లేట్) ల కుమార్తె కుమార్తె అక్షయ వివాహ నిర్చాయమై పెళ్లి ముహూర్తం పెట్టుకోవడం జరిగింది.ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసు కున్న టీవీటీ ఫౌండేషన్ వ్యవ స్థాపకులు తాళ్ళ వెంకటేశ్వర్లు - అశోక కుమారి దంపతులు ఔదార్యం చూపి లొండ సుకన్య కుమార్తె వివాహాఖర్చులకు గాను రూ. 10,000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ టీవీటీ ఫౌండేషన్ ఎల్లపుడు అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీవీటీ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

**త్రివేణి కి అండగానిలిచిన టీవీటీ ఫౌండేషన్**

వేములపల్లి మండలం ఆమన గల్లు గ్రామానికి చెందిన ఎరకచెర్క పిచ్చయ్య-శేషమ్మ కుమార్తె ఎరకచెర్క త్రివేణి కి పెళ్లిముహూర్తం పెట్టుకోవడం జరిగింది.స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న టీవీటీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు తాళ్ళ వెంకటేశ్వర్లు - అశోక కుమారి దంపతులు త్రివేణి వివాహాఖర్చులకు గాను రూ. 5000 నగదు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్బంగా నవ వధువు త్రివేణి ని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో టీవీటీ ఫౌండేషన్ సభ్యులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.





# సమంత బర్త్ డే సందర్భంగా ఆమె గుడిలో అన్నదానం, సేవా కార్యక్రమాలు

చెన్నై చంద్రం సమంత ఇప్పుడు తెలుగు హీరోయిన్‌గా మారింది. నాగ చైతన్యని పెళ్లి చేసుకున్న తర్వాత అందరు ఆమెని తెలుగు అమ్మాయిగానే భావించారు. విడాకుల తర్వాత కూడా సమంత తెలుగు ప్రేక్షకుల మదిలో నిలిచే ఉంది. గ్లామర్ హీరోయిన్‌గా కెరీర్ ప్రారంభించిన సమంత తన కంటూ ప్రత్యేకమైన ఇమేజ్ క్రియేట్ చేసుకొని సోలో హీరోయిన్‌గా సినిమాలు చేస్తూ మంచి హిట్స్ అందుకుంది. అలానే పలు సేవా కార్యక్రమాలు కూడా చేస్తుంది. ఈ క్రమంలోనే ఈమెకు ఓ అభిమాని గుడి కట్టి తన అభిమానాన్ని చాటుకొన్నాడు. సమంతను దేవతగా మార్చి కొలుస్తున్నారు.



## బాహుబలి రీ రిలీజ్ .. ఈ సారి ఎలాంటి చరిత్ర సృష్టిస్తుందో మరి..!

తెలుగు చలన చిత్ర పరిశ్రమ స్థాయిని పెంచిన చిత్రం బాహుబలి. ఈ సినిమా తర్వాత టాలీవుడ్ సినిమా స్థాయి పూర్తిగా మారింది. భారీ బడ్జెట్‌తో అత్యద్భుతమైన చిత్రాలు రూపొందుతున్నాయి. బాలీవుడ్ తో పాటు ఇతరులు కూడా మన పరిశ్రమపై దృష్టి సారిస్తున్నారు. బాహుబలి చిత్రం రెండు పార్ట్‌లుగా విడుదలై కనీవిని రికార్డులని సాధించింది. తొలి పార్ట్ కన్నా కూడా రెండో పార్ట్ సినీ ప్రియులలో ఎంతో ఆసక్తిని కలిగించింది. కట్టప్ప బాహుబలిని ఎందుకు చంపాడు అనే సస్పెన్స్ తో బాహుబలి రెండో పార్ట్ బాక్సాఫీస్‌ని షేక్ చేసింది అని చెప్పాలి. భారీ అంచనాల నడుమ అన్ని భాషల్లో విడుదలైన ఈ చిత్రం కలెక్షన్స్ పరంగా ఒక సునామీని సృష్టించింది. బాహుబలి సినిమాతో దర్శకుడు రాజమౌళి, హీరో ప్రభాస్‌లకే కాదు అందులో నటించిన ప్రతి ఒక్కరికి కూడా మంచి పేరు ప్రఖ్యాతలు లభించాయి. టీవీ టెలికాస్ట్ లో కూడా బాహుబలి చిత్రం ఒక ప్రభంజనం. అలాంటి చిత్రాన్ని రీ రిలీజ్ చేయబోతున్నట్టు ఆ చిత్ర నిర్మాతలు అధికారిక ప్రకటన చేశారు.



# అప్పట్లో నాకు అదే పెద్ద సమస్య

‘సంక్రాంతికి వస్తున్నాం’ హిట్‌తో జోష్ మీదున్నారు అందాలభామ మీనాక్షి చౌదరి. ప్రస్తుతం నవీన్ పోలిశెట్టి ‘అనగనగా ఒక రాజు’ సినిమాలో నటిస్తూ బిజీగా ఉన్నారమె. కాలేజీ రోజుల్లో తాను ఎదుర్కొన్న ఓ సమస్య గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికరంగా చెప్పుకొచ్చారు మీనాక్షి. ‘కాలేజీ రోజుల్లో చాలామంది నాతో డిస్టెన్స్ మెయింటైన్ చేసేవారు. ప్రత్యేకంగా చూసేవారు. దాంతో నేను కూడా ఇతరులతో ఫ్రీగా ఉండలేకపోయేదాన్ని.మాట్లాడటానికి కూడా ఇబ్బంది పడేదాన్ని. దానికి బలమైన కారణం ఉంది. అదేంటంటే.. ఆ రోజుల్లోనే నా ఎత్తు 6.2. దాంతో నా పక్కన నడిచేందుకు ఫ్రెండ్స్ ఇష్టపడేవారు కాదు. అబ్బాయిలైతే డిస్టెన్స్ మెయింటెన్ చేసేవాళ్లు. అప్పట్లో నా ఎత్తే నాకు అతిపెద్ద సమస్య. ఓ రోజు నాన్నకు నా సమస్యను వివరించా. ఆయన ఆర్మీ ఆఫీసర్. ఏదైనా నిర్మొహమాటంగా చెప్పేస్తారు.‘నీ సమస్యను నువ్వే పరిష్కరించుకో..’ అని సింపుల్‌గా సెలవిచ్చారు. అప్పటినుంచే నా గురించి నేను ఆలోచించడం మొదలుపెట్టా. ఆ క్రమంలోనే అందాల పోటీల్లో పాల్గొన్నా. నటిగా మారా. వచ్చిన ప్రతి అవకాశాన్నీ సద్వినియోగం చేసుకుంటూ ఇక్కడిదాకా వచ్చా.’ అంటూ చెప్పుకొచ్చారు మీనాక్షి చౌదరి.



# రాజమౌళి మహాభారతంలో ఆ ముగ్గురు?.. శ్రీకృష్ణుడిగా ఎవరంటే?

దర్శకధీరుడు రాజమౌళి జీవితాశయం ‘మహాభారతం’. ఈ విషయాన్ని ఆయనే పలు సందర్భాల్లో చెప్పారు. ‘మహాభారతం’ తీయడం తన జీవితాశయమని, కాకపోతే దాన్ని తెరకెక్కించాలంటే ప్రస్తుతం తనకున్న అనుభవం చాలదని, మహాభారతాన్ని ఒకట్రెండు భాగాల్లో చెప్పలేమని.. కనీసం అయిదారు భాగాలన్నా తీయాల్సుంటుందని పలు సందర్భాల్లో రాజమౌళి అన్నారు. అయితే.. ఇటీవల ఓ నేషనల్ చానల్ ఇంటర్వ్యూలో ‘మహాభారతం’ గురించి రాజమౌళి చెప్పిన విషయాలు ప్రస్తుతం చర్చనీయాంశంగా మారాయి. దాంతో రాజమౌళి ‘మహాభారతం’ ఇప్పుడు మళ్లీ హాట్ టాపిక్‌గా మారింది. ‘మీరు మహాభారతం తీస్తే.. ఏఏ పాత్రలకు ఎవర్ని తీసుకుంటారు?’ అన్న ప్రశ్నకు రాజమౌళి సమాధానమిస్తూ.. ‘శ్రీకృష్ణ పాత్రకు తారక్‌ని తీసుకుంటా. ఎందుకంటే ఆ పాత్రను తన స్థాయిలో ఎవరూ రక్తికట్టించలేరు. అతనిలో వాళ్ల తాతగారి పోలికలుంటాయి. అతన్ని కృష్ణుడిగా ఆడియన్స్ అంగీకరిస్తారు.


# సెంటిమెంట్ వర్కవుట్ అయితే హిట్ పక్కా!

చిరంజీవి కొత్త సినిమా కోసం ఓవైపు అభిమానులంతా ఎదురుచూస్తుంటే.. అనిల్ రావిపూడి తనతో షూట్ ఎప్పుడు మొదలుపెడతాడా? ఆ సెట్‌లోకి తానెప్పుడు ఎంట్రీ ఇస్తానా.. అని మెగాస్టార్ ఎదురు చూస్తున్నారు. ఈ విషయాన్ని స్వయంగా ఆయనే తెలియజేశారు. ‘ఈ కథలోని సీన్స్‌ని అనిల్ వివరిస్తుంటే నవ్వు ఆపుకోలేకపోయా. ఈ మూవీ సెట్‌లోకి ఎప్పుడు అడుగు పెడతానా.. అని ఆసక్తిగా ఎదురుచూస్తున్నా.’ అని చిరంజీవి అన్నారు.ప్రస్తుతం అనిల్ ఈ సినిమా సెకండ్ హాఫ్ స్క్రిప్ట్ పనిమీద వైజాగ్‌లో ఉన్నారు. కథ రీత్యా సెకండ్ హాఫ్‌లో చిరంజీవి పాత్ర వైవిధ్యంగా ఉంటుందట. చిత్తూరు యాసతో డిఫరెంట్ బాడీ లాంగ్వేజ్‌తో మెగాస్టార్ కనిపిస్తారట. దానికోసం అనిల్ ప్రస్తుతం కసరత్తులు చేస్తున్నారు. ఇందులో కథానాయికగా నయనతార ఖరారైనట్టు వార్తలు బలంగా వినిపిస్తున్నాయి. ఈ సినిమాకోసం ఆమె భారీ పారితోషికాన్ని డిమాండ్ చేశారట. అలాగే ఈ కథలో సిస్టర్ పాత్ర చాలా కీలకమని తెలుస్తున్నది ఆ పాత్రను నటి జ్యోతిక పోషించనున్నట్టు సమాచారం. వీరిద్దరూ కలిసి రజనీకాంత్‌తో నటించిన ‘చంద్రముఖి’ బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచింది. ఇప్పుడు చిరంజీవితో వీరిద్దరూ కలిసి నటించబోతున్నారు. ఇది కూడా పక్కా హిట్ అని అభిమానులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు.









# భూ భారతితో సమస్యలకు చెక్





**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**

భూ సమస్యల పరిష్కారానికే రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండల కేంద్రంలో భూ భారతి అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తీసుకువచ్చిన ధరణి పోర్టల్లో భూ సమస్యలకు పరిష్కారం లేదని, అలాంటిది భూ భారతిలో రైతుల భూ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. ఇందుకుగాను అధికారులే భూ సమస్యలను పరిష్కరించేందుకు గ్రామాలకు వస్తారని, రైతులు వారికున్న భూ సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురావాలని సూచించారు. ధరణిలో సమస్యలు పరిష్కరించేందుకు అధికారులకు కూడా అవకాశం ఉండేది కాదని, భూ భారతిలో సమస్యలను పరిష్కరించే అధికారం తహసిల్దార్ నుండి మొదలుకొని జిల్లా కలెక్టర్ వరకు ఇవ్వడం జరిగిందని, 80 శాతం సమస్యలు తహసిల్దార్ వద్దనే పరిష్కారం అవుతాయని ఎంపి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం వచ్చిందని, ప్రజా ప్రభుత్వమని, రైతు భరోసా, సన్న బియ్యం, రైతు రుణ మాఫీ , భూ భారతి వంటి అనేక ప్రతిష్టాత్మక పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడుతూ మనిషికి జీవనాధారమైన భూమి సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తెచ్చిందన్నారు. ధరణి వలన కలిగిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని వాటిని పరిష్కరించేందుకు ప్రభుత్వం ధరణి స్థానంలో భూ భారతి తీసుకొచ్చిందన్నారు. ధరణిలో కొంతమంది మాత్రమే లబ్ధి పొందారని, తమ ప్రభుత్వం భూ సమస్యలకు పరిష్కారం కల్పించే విధంగా స్పష్టమైన భూభారతి చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. దీనిని రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల మేరకు 6 గ్యారంటీలను అమలు చేస్తున్నదని, ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు ఎల్పీజీ గ్యాస్ కనెక్షన్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం, రైతు భరోసా, రైతు బీమా వంటివి అమలు చేయడం జరుగుతున్నదని, అలాగే రైతు రుణమాఫీ కింద 21 వేల కోట్ల రూపాయలను రైతుల ఖాతాలో జమ చేయడం జరిగిందని, దాంతోపాటు ఇటీవల సన్న బియ్యం వంటి ప్రతిష్టాత్మక పథకాన్ని అమలు చేసిన ఘనత తమ ప్రభుత్వానికి ఉందన్నారు.శాసనమండలి సభ్యులు శంకర్ నాయక్ మాట్లాడుతూ ధరణిని రద్దుచేసి కొత్త చట్టం తీసుకొస్తామని చెప్పిన విధంగానే భూ భారతి కొత్త చట్టం తీసుకురావడం జరిగిందని, తమ ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టం వల్ల ఎవరు కోర్టుకు, ట్రిబ్యునల్ కు వెళ్లాల్సిన అవసరం లేదని, 80 శాతం భూ సమస్యలు తహసిల్దార్ తో,తక్కినవి ఆర్డీఓ, జిల్లా కలెక్టర్ ద్వారానే పరిష్కారం అవుతాయని తెలిపారు. అనేక సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ ధరణిలో భూములకు సంబంధించి ఉన్న సమస్యలను భూ భారతిలో పరిష్కరించేందుకు ఉన్న వెసులుబాట్లను వివరించారు. రికార్డుల సవరణకు భూ భారతిలో ఆ అవకాశం ఉందన్నారు. భూములకు సంబంధించిన రికార్డులను ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న గ్రామపంచాయతీ పరిధిలో ప్రదర్శించడం జరుగుతుందని, ఏవైనా తప్పులుంటే సరి చేసుకోవచ్చన్నారు.జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ అమల్లోకి వస్తుందని, చట్టం ఇదివరకే అమలులో ఉందన్నారు. రైతులు భూములను ఎవరు అన్యాక్రాంతం చేసుకోవడానికి భూ భారతిలో అవకాశమే లేదని, సరైన ఆధారాలు రికార్డులు కలిగి ఉండి భూమి మీద ఉంటే చాలన్నారు .నల్గొండ ఆర్డీఓ వై.అశోక్ రెడ్డి చట్టం గురించి రైతులకు అవగాహన కల్పించారు .మార్కెట్ కమిటీ అధ్యక్షులు శంకర్రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మురళి, వైస్ చైర్మన్ నరసింహా, మహేందర్ రెడ్డి, తహసిల్దార్ సైదులు సమావేశానికి అధ్యక్షత వహించారు.ఎంపీడీఓ గార్లపాటి జ్యోతిలక్ష్మి, ఇతర మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు అవగాహన సదస్సులో హాజరయ్యారు.



## పంచాయతీ కార్యదర్శిపై దాడి తగదు






**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ మండలం ధీరావత్ తండా గ్రామపంచాయతీ కార్యదర్శి కోల సాయికుమార్ పై దాడిని నిరసిస్తూ మంగళవారం మండల పంచాయతీ కార్యదర్శులు నల్ల బ్యాడ్జిలు ధరించి స్థానిక సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు, ఎంపిడిఓ ఎం.శేషగిరిశర్మకు వినతిపత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా కార్యదర్శులు మాట్లాడుతూ ఈ నెల 28న ఇందిరమ్మ ఇళ్ల వెరిఫికేషన్ ఆఫీసర్ అయిన నీటిపారుదల శాఖ ఎఇకు సహాయంగా కార్యదర్శి వెళ్లగా ఆ విషయంలో ఎలాంటి సంబంధం లేకున్న కార్యదర్శిపై గ్రామస్థులు పానుగోతు నాగరాజు దాడి చేసి దూషించారని ఆరోపించారు. సర్వేను పూర్తిగా వెరిఫికేషన్ ఆఫీసర్ అప్పగించాలని, సాయంత్రం కాకుండా ఉదయం పూట సర్వే చేసేలా చర్యలు తీసుకోవాలని వారు కోరారు. అన్ని యూనియన్లు ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో కె.శైలజ, మాధవరెడ్డి, లావణ్య, సాజిద్ బేగ్, పాల్గొన్నారు.

## బిస్మార్ట్ భువనగిరి జిల్లా ప్రధాన కార్యదర్శి కి ఘన సన్మానం

– ప్రత్యేక పూజలు నిర్వహించి, సత్కరించిన స్కూల్ సిబ్బంది



**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

బి స్మార్ట్ భువనగిరి జిల్లా నూతన కమిటీ లో ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నికైన రామన్నపేట డోన్ బోస్కో హైస్కూల్ ప్రిన్సిపాల్ పిజివి చిట్టి బాబు ను రామన్నపేట డోన్ బోస్కో హైస్కూల్ సిబ్బంది, చిట్యాల అఘస్త్య స్కూల్ సిబ్బంది మరియు నల్లగొండ అర్ అర్ విద్యా క్షేత్ర స్కూల్ సిబ్బంది వేములకొండ దేవస్థానం నందు ప్రత్యేక పూజలు నిర్వహించి చిట్టి బాబు ను ఘనంగా సన్మానించారు. మా యొక్క స్కూల్ కరస్పాండెంట్ గా ఉంటూ స్కూల్ యాజమాన్యాల యూనియన్ లో ఎన్నో పదవులు పొంది ఉన్నత స్థానంలో ఉండాలని సిబ్బంది కోరుకున్నారు. అనంతరం చిట్టిబాబు మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన అందరికీ ధన్యవాదాలు తెలిపి విద్యార్థులను ఉన్నత స్థానంలో నిపిపే బాధ్యత మన పాఠశాలలు, సిబ్బంది పై ఉన్నదని, ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం

**సిపిఎం ఆధ్వర్యంలో చలి వేంద్రం**

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

మిర్యాలగూడ మండలం పచ్చారుగడ్డ లో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చిరుమల్ల బిక్షం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని తెలంగాణ రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వేములపల్లి మాజీ వైస్ ఎంపిపి,ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి పాదూరి గోవర్ధన శశిధర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సిపిఎం పార్టీ ప్రజల పార్టీ అని ప్రజల పక్షాన నిలిచి అనునిత్యం ప్రజా సమస్యలపై అలుపెరుగని



పోరాటం చేస్తుందన్నారు. వేసవికాలం ఎండ తీవ్రతను గమనించి సిపిఎం పార్టీ వచ్చారుగడ్డ బస్టాండ్ సమీపంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయ మన్నారు. చలివేంద్రం ఏర్పాటుతో బాటసారులు, గ్రామ ప్రజలు దాహార్తిని తీర్చేందుకు ఎంతో ఉపయోగపడు తుందన్నారు. ప్రతి ఒక్కరూ చలి వేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాలి స్వామి, నల్లమెట్ల దుర్గయ్య, గార్లపాటి శ్యాంసుందర్ రెడ్డి, నరసింహ చారి, మూల సోమిరెడ్డి, మాలోతు మంగ్య, భూక్య భాషా, చిర్ర చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన లబ్ధిదారులకు 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలు






**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

రాజీవ్ యువ వికాసం పథకం కింద గుర్తించిన, అర్హులైన లబ్ధిదారులకు మే 25 లోగా బ్యాంకులు సమ్మతి పత్రాలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.మంగళవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసం పై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన సమీక్ష సందర్భంగా, బ్యాంకర్లు రాజీవ్ యువ వికాస పథకం కింద గుర్తించిన లబ్ధిదారులకు సమ్మతి ఇవ్వడంలో జాప్యం చేయవద్దని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతగా అమలు చేస్తున్న పథకాలలో రాజీవ్ యువ వికాస పథకం ఒకటని, అందువల్ల మండల స్థాయి కమిటీలు గుర్తించిన, అర్హులైన వారికి మే 25 నాటికి సమ్మతి పత్రాలు ఇవ్వాలని చెప్పారు. అంతేకాక లబ్ధిదారులందరికీ బ్యాంకులలో జీరో అకౌంట్ ప్రారంభించాలని తెలిపారు. లబ్ధిదారులకు మంజూరు చేసే సబ్సిడీ మొత్తం ఈ జీరో అకౌంట్లలో జమ అవుతుందన్నారు. ఎల్ డి ఎం శ్రమిక్, ఇంచార్జ్ ఈడిఎస్ సి కార్పొరేషన్ మాన్య నాయక్, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు.

## ఘనంగా శత చండీయాగం- కుంకుమార్చనలు




**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు గ్రామంలో శ్రీ భవానీ రుద్రేశ్వర స్వామి ఆలయంలో భైరవభట్ల చక్రధర్, నాగిళ్ల హరికృష్ణ అనఘ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో శ్రీ రుద్ర సహిత శత చండీయాగ మహోత్సవ వేడుకలు నాలుగవ రోజు మంగళవారం నిర్వహించగా, శ్రీ మాధవ నంద సరస్వతి స్వామి వారు వేడుకలను సదర్శించి, శ్రీ భవాని రుద్రేశ్వర స్వామిని, మరియు అమ్మవారిని, హోమశాలలను సందర్శించినారు. అనంతరం స్వామి భక్తులకు గీతోపదేశం తో పూజలను నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం కొడకండ్ల రాధాకృష్ణ శర్మ, భైరవభట్ల మృత్యుంజయ శర్మ, నాగిళ్ల రామకృష్ణ శర్మ మరియు వేద పండితులతో కలిసి పలువురు దంపతులతో శత చండీయాగాన్ని నిర్వహించి, సుమారు 300 మంది మహిళలచే భక్తిశ్రద్ధలతో ఘనంగా కుంకుమార్చనలను జరిపించినారు. ఈ కార్యక్రమంలో వి ఏకానందం, వి రఘువీర్, ఎస్ మల్లేశం గౌడ్, జె వెంకట్ రెడ్డి, టి ఉమారాణి, పి మహేందర్, యాదయ్య సార్, వెంకటేష్ యాదవ్, ఆగయ్య సేటు, కూస కిష్టయ్య, దేవదాసు, వి శ్రీకాంత్ రెడ్డి, వెంకటాద్రి,



అవ్వలు శ్రీనివాస్, టి శ్రీధర్ యాదవ్, ఆకుల శ్రీను, బీర బ్రదర్స్, గ్రామా పెద్దలు మరియు ఇతర గ్రామాల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని అన్నదాన ప్రసాదాలను స్వీకరించినారు.

## పెండింగ్ పనులు పూర్తి చేయాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ పట్టణంలో ప్రజారోగ్య శాఖ చేపట్టిన పనులన్నీ సత్వరం పూర్తి చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మంగళవారం మునిసిపల్ కార్యాలయంలో ప్రజారోగ్య శాఖ, ఆర్ అండ్ బి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పనుల్లో నిదానం పనికి రాదని అన్నారు. సమావేశంలో ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సత్యనారాయణ, డిఇఇలు మనోహర్, వెంకన్న, ఎఇ సాయితేజలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



తెలంగాణ దిక్సూచి

బుధవారం, 30 ఏప్రిల్ 2025 పేజీలు : 8

## జైలు నుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలి




వార్త 8లో

# సజావుగా ధాన్యం కొనుగోలు

**ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలి...!!**
**సఖి కేంద్రం ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి...!!!**
**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!**




ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం, జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు.

వార్త 2లో



## రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం

వార్త 8లో



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన కె హెచ్ ఆర్ ఫౌండేషన్

వార్త 8లో

## సన్నబియ్యం పథకం దేశానికే ఆదర్శం

### మంత్రి పొంగులేటి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ భూ భారతి చట్టం అవగాహన ర్యాలి పర్యటనలో భాగంగా మధ్యానం సన్నబియ్యం లబ్ధిదారుని ఇంట్లో భోజనం చేస్తున్న రెవెన్యూ శాఖ మంత్రి వరంగల్ ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంత్రి కొండా సురేఖ నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ సత్య శారద వర్ధన్నపేట ఎమ్మెల్యే నాగరాజు పాల్గొన్నారు



## సీఎం సహాయ నిధి

# పేదలకు వరం

**మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



వార్త 2లో



## ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు

వార్త 8లో

# సజావుగా ధాన్యం కొనుగోలు

## ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలి...!!

## సఖి కేంద్రం ఫిర్యాదుల పట్ల వెంటనే స్పందించాలి...!!!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!



**జనగామ, అక్షిత ప్రతినిధి:**

ధాన్యం కొనుగోళ్లను సజావుగా నిర్వహించాలని, ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రంలో ఓపీ సేవలను మరింతగా పెంచాలని, సఖి కేంద్రం సహాయక నంబర్ కు వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.మంగళవారం, జిల్లాలోని వెంకిర్యాల, గానుగుపహాడ్ గ్రామాల పరిధిలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల (పీఏసీఎస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని, ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, ఓపీఎంఎస్ లో ఎప్పటికప్పుడు నమోదు చేస్తున్నారా? రైతులు కేంద్రంలో ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని ప్రతిరోజూ పరిశీలిస్తున్నారా? సకాలంలో ధాన్యాన్ని మిల్లులకు తరలిస్తున్నారా? అలాగే కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం కుప్పల గురించి పలు వివరాలను కేంద్ర నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు.ఈ క్రమంలో వారు స్పందిస్తూ.. ఎప్పటికప్పుడు ధాన్యం కొనుగోలు వివరాలను ఓపీఎంఎస్ లో నమోదు చేస్తున్నామని, కేంద్రంలో రైతులు ఆరబోసిన ధాన్యం తేమ శాతాన్ని కూడా ప్రతిరోజూ పరిశీలించి, కావాల్సిన తేమ శాతానికి రాగానే కాంటా పూర్తిచేసి మిల్లులకు తరలిస్తున్నామని కేంద్ర నిర్వాహకులు కలెక్టర్ కు వివరించారు.ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని కేంద్ర నిర్వాహకులను హెచ్చరించారు. తాలు లేకుండా సరిచూసుకోవాలని, తేదీ, రైతు పేరు, ఫోన్ నంబర్, ధాన్యం కొనుగోళ్ళ పూర్తి వివరాలతో రిజిస్టర్లలో సక్రమంగా నమోదు చేయాలని, తేమ శాతం వచ్చిన వెంటనే ధాన్యం కొనుగోలు పూర్తిచేసి, అదే రోజు సంబంధిత మిల్లులకు తరలించాలని, కేంద్రాల్లో ఎక్కువ రోజుల వరకు నిల్వ చేయకూడదని కేంద్ర నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం గానుగుపహాడ్ గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని సిబ్బందికి సంబంధించిన హాజరు రిజిస్టర్ లను పరిశీలించి, తగు సూచనలు చేశారు. ప్రతి రోజూ విధులకు తప్పనిసరిగా హాజరు కావాలని సూచించారు. లేని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆరోగ్య ఉప కేంద్రానికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ఉప కేంద్రంలో ఉన్న ఔషధాల గడువు తేదీని పరిశీలించి, సరిపడా మందుల నిల్వలు ఉండేలా చూసుకోవాలని సూచించారు.తదనంతరం జిల్లాలోని వడ్లకొండ రోడ్డు నందు గల సఖి కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి, పరిశీలించారు.ఈ నేపథ్యంలో సంబంధిత రికార్డులను తనిఖీ చేసి, స్టాఫ్ రూం, కౌన్సెలింగ్ గదులను తనిఖీ చేశారు. అలాగే మహిళలకు అందిస్తోన్న సేవల గురించి ఆరా తీశారు.ఇప్పటివరకు వచ్చిన ఎన్ని ఫిర్యాదులకు పరిష్కారం చూపించారని? బాల్య వివాహాల నిర్మూలనకు తీసుకుంటున్న చర్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట తహసీల్దార్ హుస్సేన్, డీటీ సీఎస్ శ్రీనివాస్, సఖి కేంద్రం నిర్వాహకురాలు రేణుక, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# కొమురవెల్లి మల్లన్న ఆలయంలో నిర్వహించిన పూజ సామాగ్రి టెండర్లు రద్దు చేయండి

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

కొమురవెల్లి మల్లన్న ఆలయంలో గత 25సంవత్సరాలుగా సుమారు 100 కుటుంబాల వరకు మల్లికార్జున స్వామి వారి ఆలయం వద్ద పూజకు సంబంధించిన పసుపు, కుంకుమ అమ్ముకొని జీవనోపాధి పొందుతుంటే వాటిని కూడా టెండర్ నిర్వహించి తమ జీవనోపాధి లేకుండా చేస్తున్నారని గ్రామానికి చెందిన మహిళలు అధికారులపై,నాయకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామ మహిళలు మాట్లాడుతూ కొమురవెల్లి గ్రామానికి చెందిన మహిళలు ఎలాంటి జీవనాధారం లేకుండా ఉన్నవారు ఆలయం వద్ద పసుపు, కుంకుమ, పూలు తదితర వస్తువులు విక్రయిస్తు జీవనం సాగిస్తున్నారు.. కానీ గత నెల రోజుల క్రితం ఆలయ అధికారులు స్వామివారి ఆలయ పరిధిలో పూజ సామగ్రి అమ్ముకొనడానికీ బహిరంగ వేలం నిర్వహించారు.అని కొమురవెల్లి గ్రామానికి చెందిన మహిళలు



మాత్రం ఈ టెండర్ ను తిరస్కరించారు.. కానీ ఆలయ అధికారులు మాత్రం పూజసామాగ్రి టెండర్ నిర్వహించగా గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు అధిక టెండర్ పాడి టెండర్ దక్కించుకున్నారు.దానివల్ల గ్రామానికి చెందిన సుమారు100 మహిళలు ఆలయ ఆవరణలో పసుపు ,కుంకుమ విక్రయిస్తుండగా టెండర్ దక్కించుకున్న వ్యక్తులు గ్రామానికి చెందిన మహిళలను అమ్ముకొనివ్వకుండా వారిపై భౌతిక దాడులు నిర్వహించారు.వారిలో కొందరిని తీవ్రంగా గాయపర్చారు.అలాగే టెండర్ దారులు,గ్రామ మహిళలు వేర్వేరుగా స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది..ఆలయ పరిధిలో గత 25 సంవత్సరాలుగా స్వామివారికి సంబంధించిన పూజసామాగ్రిలో భాగంగా పసుపు,కుంకుమ తదితర వస్తువులు జీవనోపాధి పొందుతున్న ఆలయ అధికారులను, స్థానిక నాయకులను కోరడం జరిగింది. టెండర్ రద్దుచేసి అందరికీ జీవనోపాధి కల్పించాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

## మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

**అక్షిత న్యూస్, వేములపల్లి:**

ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరం లాంటిదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అన్నారు. వేములపల్లి మండలం ఆమనగల్లు గ్రామానికి చెందిన తాజా మాజీ గ్రామపంచాయతీ రెండవ వార్డు సభ్యుడు ముండ్ల కళ్యాణ్ యాదవ్ ఇటీవల అనారోగ్యానికి గురై ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందాడు.శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, తాజా మాజీ సర్పంచ్ వల్లంపట్ల ఝాన్సీ ప్రవీణ్ కుమార్ సహాయంతో ఆర్థిక సహాయం కోసం ముఖ్యమంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నాడు. మిర్యాల గూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన రూ. 50,000 చెక్కును ఎమ్మెల్యే బిఎల్ఆర్ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ సాయి యాదవ్, మున్నా అఖిల్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# మే డేను విజయవంతం చేయాలి

## ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సయీద్

**మిర్యాలగూడ, ఏప్రిల్ 29 అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సయీద్ పిలుపునిచ్చారు. కారు, జీపు అడ్డా వద్ద పట్టణంలోని ప్రధాన కూడలిలో సిపిఐ, ఏఐటీయూసీ దిమ్మెలకు పెయింటింగ్ వేస్తున్న సందర్భంగా మంగళవారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మికుల హక్కులను పాలక ప్రభుత్వాలు కాలరాస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. పెట్టుబడిదారులకు అనుకూలంగా కార్మిక చట్టాలను మార్పు చేసే ప్రయత్నం, కుట్రలను కార్మిక లోకం తిపి కొట్టాలని సూచించారు. మేడే వేడుకలను వాడవాడలా నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జీపు, కారు యూనియన్ ప్రధాన కార్యదర్శి అస్గర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గోపానాయక్, కోశాధికారి వెంకన్న, శ్రీనివాసరాజు, జానయ్య, రఫీ, పాష, హాజీ పాల్గొన్నారు.



# ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న కరువు భత్యం వెంటనే ప్రకటించాలి

## -ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఉద్యమకారుల త్యాగాలతో అమరుల బలిదానాలతో సాధించుకున్న స్వరాష్ట్రములో ఉద్యమ ప్రభావంతో అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ నాయకులు అధికారాన్ని అడ్డం పెట్టుకొని అడ్డగోలుగా సమిష్టి వనరులను కొల్లగొట్టి తమ ఆస్తులను ఆదాయాలను ఎంచుకున్నారు. చట్టం ప్రకారం రాజ్యాంగ ప్రకారం పరిపాలించాలన్న ప్రజాస్వామిక సంప్రదాయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం మరిచారు అందుకే ప్రత్యామ్నాయ రాజకీయాల కోసం కొత్త పార్టీ అవసరం అని ప్రొఫెసర్ కోదండరాం భావించి తెలంగాణ జన సమితి పార్టీని లక్షలాది మందితో 29 ఏప్రిల్ 2018 ప్రారంభించారు. ఇప్పటివరకు ఏడు సంవత్సరములు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆవిర్భావ దినోత్సవం నల్గొండ జిల్లా కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. టిజేఎస్ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర నాయకులు ఎమ్మెల్సీ కాంటెస్ట్ అభ్యర్థి పన్నాల గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ ఆవిర్భావము జరిగినప్పటి నుండి ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషించినం మండల రెవెన్యూ కార్యాలయంలో భూమి రికార్డులు ప్రక్షాళన చేయాలని ధరణిలోని తప్పులను సరిచేయాలని శివన్న గూడెం- చర్లగూడెం రిజర్వాయర్ లో భూములు కోల్పోయిన నిర్వాసితులకు తగిన నష్టం పరిహారం చెల్లించాలని, ఆర్టీసీ కార్మికులు చేసిన 53 రోజుల సమ్మెలో పాల్గొని వారి కి సంపూర్ణ మద్దతు తెలపడం జరిగింది. కృష్ణ ప్రాజెక్టులకు అడ్డుపడుతున్న కేంద్ర గెజిట్ను రద్దు చేయాలని మరియు నల్గొండ జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను సత్వరమే పూర్తి చేయాలని కృష్ణ జలాల పరిరక్షణ యాత్ర ఉదయ సముద్రం నుండి శ్రీశైలం సొరంగ మార్గం వరకు మే 20 22 లో 9 రోజులు యాత్ర చేయడం జరిగింది. గత ప్రభుత్వం అప్రజాస్వామికంగా నియంతృత్వంతో విచ్చలవిడిగా దోపిడికి పాల్పడుతున్న కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించడానికి కాంగ్రెస్కు ఎన్నికల్లో మద్దతు ఇచ్చి గెలిపించడం జరిగింది. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ముఖ్యంగా కాంగ్రెస్ కు అండగా ఉండి గెలిపించిన రైతులు, ఉద్యోగులు పెన్షనర్ల సమస్యలు పరిష్కరించకపోవడం విచారకరం.రైతులకు రైతు భరోసా వెంటనే చెల్లించాలని భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పెన్షనర్లకు ఐదు డిఏ లు బకాయిలు పడినవి వెంటనే చెల్లించాలని ఉద్యోగ విరమణ పొందిన వారికి రావలసిన బకాయిలను వెంటనే చెల్లించాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ మాట్లాడుతూ దండకారణ్యంలో ఆదివాసీలపై కొనసాగుతున్న ఆపరేషన్ కగార్ను ఆపాలని అమాయక ఆదివాసీలపై జరుగుతున్న ధమనకాండను కొనసాగించడం అమానుషమని వెంటనే కాల్పులు ఆపి శాంతి సంఘంతో చర్చలు జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు లాపూర్ క్రాంతి కుమార్ డాక్టర్ తోటి నరసింహచారి కే కిరణ్ కుమార్ వంగాల వెంకటరెడ్డి కట్ల జగన్నాథం పాల నవీన పాల్గొన్నారు.

# హెూం శాఖ విద్యాశాఖ మైనారిటీ శాఖలకు వెంటనే మంత్రులను నియమించాలి

## -పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తెలంగాణ ప్రభుత్వానికి విన్నపం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

తెలంగాణ రాష్ట్రంలో హెూం శాఖ విద్యాశాఖ మైనారిటీ శాఖలకు వెంటనే మంత్రులను నియమించాలని పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ షేక్ అబ్దుల్ రహిమాన్ తెలంగాణ ప్రభుత్వానికి విన్నపం చేశారు. మంత్రులు లేకపోవడం వలన పాలన మైనార్టీ శాఖలో సంక్షేమ పథకాలు మైనార్టీలకు అందడం లేదన్నారు. మంత్రి వర్గంలో ముస్లిం సామాజిక వర్గానికి ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో త్వరలో జరగబోయే క్యాబినెట్ విస్తరణలో హెూంశాఖ విద్యాశాఖ మైనారిటీ శాఖ సంబంధిత మంత్రులను వెంటనే బత్తి చేయాలంటే ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థుల బంగారు భవిష్యత్తు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని ఆకునూరు మరియు కాశ గుడిసెలు, గ్రామాలలో జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ ఆఫీసర్ బేతి భాస్కర్, ముందస్తుగా బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్ ఓ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని అర్హతలు కలిగినటువంటి ఉపాధ్యాయులు ఉంటారని, విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, కంప్యూటర్ బోధన, సాంకేతికపరంగా విద్యాబోధన, అందించడం జరుగుతుంది, కావున విద్యార్థులందరూ ప్రభుత్వ పాఠశాలలో చేరి వారి బంగారు




భవిష్యత్తుకు బాటలు వేసుకోవాల్సిందిగా కోరనైనది. ఈ బడిబాట కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రచ్చకృష్ణయ్య, ఆకునూర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. ఐలయ్య, పిఎస్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అయోధ్య, ఆంజనేయులు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉప్పల ప్రభాకర్, కృష్ణమూర్తి, రవీందర్, సంతోష్ రెడ్డి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, శ్రావణ్ కుమార్, నరేష్, రాధాబాయి, మరియు సిఆర్పిలు కనకరాజ్, రజని, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయున్ని ఆదర్శం గా తీసుకొని విద్యార్థిని సహాయం

**చేర్యాల,అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలంలోని శబాష్ గూడెం గ్రామానికి చెందిన భీమనపల్లి బిక్షపతి వారి రెండవ కుమార్తె సింధు తన పుట్టినరోజు సందర్భంగా, మంగళవారం మండల కేంద్రంలోని మనో చేతన పాఠశాలలో చదువుతున్న ఇద్దరు మానసిక వికలాంగులకు మువ్వ కిరణ్, ఉగ్ర శంకర్ అనే విద్యార్థులకు రూ. 2500 చొప్పున, బియ్యం, నిత్యావసర సరుకులను ఉపాధ్యాయులు సంఘ సేవకులు అందె విజయ్ కుమార్ చేతుల మీదుగా అందజేశారు. అనంతరం సింధు మాట్లాడుతూ జడ్పీహెచ్ఎస్ నాగపురి గ్రామంలో 6వ తరగతి చదువుతున్నానని, నాకు ఆంగ్లం బోదించే గురువు అందే విజయ్ సార్ తాను చేసే సేవా కార్యక్రమాల ద్వారా స్ఫూర్తి ని పొందానని తెలిపారు. ఈ కార్యక్రమం లో మనోచేతన నిర్వాహకురాలు కాశెట్టి రమాదేవి, తేరాల శ్రీధర్, పాల్గొన్నారు.



# గిరిజన నూతన కార్యవర్గ సమావేశం.

**మేడ్చల్,అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరది లో గిరిజన విద్యార్థి సంఘం మేడ్చల్ జిల్లా నూతన కార్యవర్గ సమావేశం మంగళవారం.నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గిరిజన విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షులు ఇందల్ రాథోడ్,తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర ప్రవీణ్ నాయక్, పాల్గొన్నీ.అధ్యక్షన నూతన జిల్లా కమిటీనీ ఎన్నుకున్నారు.మేడ్చల్ మల్కాజగిరి జిల్లా అధ్యక్షులుగా కొర్ర వినయ్ నాయక్ ని ఎన్నుకున్నారు.ఈ కారిక్రమం లో గిరిజన విద్యార్థి సంఘం నాయకులు ప్రసాద్ నాయక,సునీల్, పాల్గొన్నారు..



# ఇందిరమ్మ ఇళ్లలో అవకతవకాలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో అవకతవకలు జరిగాయని నిజమైన పేద లబ్ధిదారులకే ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అందించాలని ఖమ్మం ఎంపీ కాంటెస్ట్ అభ్యర్థి షేక్ మహ్మద్ రసూల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొన్ని మండలాలు గ్రామాలలో అర్హతలు లేకున్నా కాంగ్రెస్ నాయకులకు ఇండ్లు కేటాయించారని ఆరోపించారు. అర్హులకు న్యాయం జరగకుంటే నిరాహార దీక్షకు సిద్ధమని తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం..

## క్రమశిక్షణ కలిగిన కార్యకర్తల తోనే పార్టీ మనుగడ..జిల్లా అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి..





**మేడ్చల్ ,అక్షిత బ్యూరో :**

క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలతోనే పార్టీ మనుగడ సాధిస్తుందని,ప్రతి కార్యకర్త పార్టీ అభివృద్ధి కోసం క్రియాశీలకంగా పనిచేయాపని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అన్నారు,కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,..దుండిగల్ పురపాలక బహదూరపల్లి లోని మేకల వెంకటేశం ఫంక్షన్ హాల్ లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది,ముఖ్య అతిథిగా సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి,పార్టీ అబ్జర్వర్లు పారిజాతా నర్సింహ రెడ్డి,భాస్కర్,మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ లు పాల్గొన్నారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ని బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి నుండి ప్రతి కార్యకర్త క్రమశిక్షణతో పనిచేయాలన్నారు,అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ ని బలోపేతం చేసేందుకు గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు త్వరలో పార్టీ కమిటీల నియామకం జరుగుతుందన్నారు,ఈ నెల 30వ తేదీ లోపు నియోజకవర్గం స్థాయిలో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచి చారు,క్రమశిక్షణతో పని చేస్తే పదవులు తానంతకు అవే వస్తాయన్నారు,తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వ చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు,పదవులు దక్కక పోయినా క్రమశిక్షణ కలిగిన ప్రతి నాయకుని కార్యకర్తకు తప్పక గుర్తింపు లభిస్తుందన్నారు,పార్టీ కోసం సంవచ్చారాల నుండి పనిచేస్తున్న గుర్తింపు లభిస్తలేదని,కనీసం పార్టీ మీటింగ్ లో స్టేజిమీదకు అనుమతించలేదని దుండిగల్ మున్సిపల్ మైనార్టీ మహిళా అధ్యక్షురాలు ఫాతిమా,మరికొందరు పార్టీ కార్యకర్తలు నాయకులను నిలదీయడంతో కొద్దిసేపు గందరగోళం నెలకొంది, నాయకులు సర్ది చెప్పడంతో సమస్య సద్దుమణిగింది,అనంతరం కార్యక్రమానికి వచ్చిన కార్యకర్తలు నాయకుల నుండి కమిటీ లిస్ట్ లను సేకరించారు,ఏకాభిప్రాయం అనంతరం కమిటీ అధ్యక్ష కార్యదర్శులతోపాటు మిగతా సభ్యులను నియమించే అవకాశం ఉన్నట్లు సమచారం.ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి భూపతి రెడ్డి పున్నారెడ్డి,గ్రంధాలయం సంస్థ చైర్మన్ శ్రీనివాస రెడ్డి,జిల్లా మహిళా అధ్యక్షురాలు రాజనోళ్ళ లక్ష్మీ,ప్రభాకర్ రెడ్డి, కిషోర్ రెడ్డి,రాము గౌడ్,జమ్మి దేవేందర్,ప్రశాంత్ గౌడ్,మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, పాల్గొన్నారు...

# గ్రేటర్ హైదరాబాద్ కార్యాలయంలో పెహల్గం ఉగ్రదాడిలో మృతి చెందిన వారి సంతాప సభ.

**హైదరాబాదు అక్షిత ప్రతినిధి..**

అమాయకుల ప్రాణాలను బలిగొన్న ఉగ్రవాదంపై అందరం కలిసి పోరాడుదాం,పహల్గామ్‌లో జరిగిన భయంకరమైన ఉగ్రవాద దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం అని అన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వాళ్ళ ఆత్మకు శాంతి చేకూరాలని మంగళ వారం రోజు గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ శ్రీమతి గద్వాల్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన పహాల్గం ఉగ్రవాదుల దాడిపై నిరసన,మరణించిన వారికి సంతాప కార్యక్రమంలో నగర మేయర్,డిప్యూటీ మేయర్,అల్ పార్టీ కార్పొరేటర్లు,మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గం కార్పొరేటర్లు రాగం నాగేందర్ యాదవ్ ,దొడ్ల వెంకటేష్ గౌడ్ ,అధికారులు మరియు సిబ్బందితో కలిసి పాల్గొని ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పించరు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. ఈ సందర్భంగా మేయర్ మరియు కార్పొరేటర్లు మాట్లాడుతూ కాశ్మీర్ సందర్శనకు వచ్చిన వారిని ఉగ్రవాదులు దారుణంగా కాల్చి చంపడం అమానవీయ చర్య అని అన్నారు.ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకున్న భారత్ దేశం మొత్తం ఏకతాటిపై నిలిచి ఉగ్రవాదాన్నికి సహకరిస్తున్న పాకిస్థాన్ దేశానికి తగిన గుణపాఠం చెప్పాలని,ఉగ్రవాదుల చర్యను ఖండించారు శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్.







# వెన్నెలగడ్డ చెరువులో వ్యక్తి మృతి

## ఆత్మహత్యగా అనుమానం



**అక్షిత న్యూస్ / గాజులరామారం :**

రెసిడెన్షియల్ పూర్‌కు చెందిన 43 ఏళ్ళ ఏనుగుల రాజశేఖర్ మృతదేహం మంగళవారం వెన్నెలగడ్డ చెరువులో లభ్యమైంది. సోమవారం సాయంత్రం వాకింగ్‌కు వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు జీడిమెట్ల పోలీసులకు మిస్సింగ్ ఫిర్యాదు చేశారు. ఆ రోజే మధ్యాహ్నం చెరువులో శవం కనిపించడంతో పెట్ బషీరాబాద్ పోలీసులు రికవరీ చేశారు. కంటి ఆపరేషన్ ఫెయిల్ కావడంతో డిప్రెషన్‌కు లోనై రాజశేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడని అతని సోదరుడు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అపరమేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురుబ్రహ్మ రాష్ట్ర అవార్డు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కొత్తకొత్తూరు గ్రామానికి చెందిన అపర మేధావి డాక్టర్ గుగ్గిళ్ళ దివ్యమూర్తికి గురుబ్రహ్మ రాష్ట్ర అవార్డు రావడం జరిగింది.ఈ అవార్డును డాక్టర్ దివ్యమూర్తి కోదాడ మాజీ ఎంపీపీ మల్లెల రాణి చేతుల మీదుగా అందుకోన్నారు 1500 చోట్ల ప్రసంగాలు ఇచ్చినందుకు ఈ అవార్డును సెయింట్ మదర్ థెరిస్సా సోషల్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ వారు డాక్టర్ దివ్య మూర్తికి ఇవ్వడం జరిగింది. తదనంతరం డాక్టర్ దివ్య మూర్తిని మాజీ ఎంపీపీ మల్లెల రాణి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ అవార్డు రావడం తనకు సంతోషంగా ఉందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఇప్పటివరకు తనకు 58 అవార్డులు వచ్చాయని 103 చోట్ల సన్మానం జరిగిందని డాక్టర్ దివ్యమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మల్లెల రాణి భర్త మల్లెల బ్రహ్మయ్య మల్లయ్య, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో ఘనంగా విజేతల దినోత్సవం

**- విద్యార్థులకు నియామక పత్రాల అందజేత..**

**-1.4 కోట్ల గరిష్ఠ వార్షిక వేతనం**

**- పీఎస్ యూలకు ముగ్గురు ఎంపిక**

**పటాన్ చెరు అక్షిత, ప్రతినిధి :**

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాదులోని కెరీర్ గైడెన్స్ సెంటర్ లో మంగళవారం నాడు విజేతల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించింది. ప్రాంగణ నియామకాలలో ఎంపికైన ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, ఫార్మసీ, సైన్స్, హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ విద్యార్థులకు నియామక పత్రాలతో పాటు విదేశాలలో ఉన్నత విద్య అభ్యసించడానికి సీట్లు పొందిన అభ్యర్థులకు ప్రవేశ పత్రాలను అందజేశారు.. 2024-25 విద్యా సంవత్సరంలో దాదాపు 270కి పైగా దేశీయ, బహుళ జాతి కంపెనీలు హైదరాబాద్ గీతంలో ప్రాంగణ నియామకాలను నిర్వహించి, బీటెక్, ఎంటెక్, బీబీఏ, బీకాం, ఎంబీఏ, బీ.ఫార్మసీ, బీఎస్సీ, ఎమ్మెస్సీ, బీఏ విద్యార్థులను ఎంపిక చేశాయని, రానున్న రెండు నెలల్లో మరో 40 కి పైగా కంపెనీలు ప్రాంగణ నియామకాలు చేపట్టనున్నట్టు గీతం వర్గాలు వెల్లడించాయి. కొంతమంది విద్యార్థులు ఉన్నత విద్యాభ్యాసం కోసం దరఖాస్తు చేసుకుని దేశ, విదేశాలలోని ప్రతిష్ఠాత్మక విద్యా సంస్థలలో ప్రవేశార్హత సాధించినట్టు తెలిపారు.

అగ్రశ్రేణి కంపెనీలలో ఇంటర్న్ షిప్ చేసిన పలువురు గీతం విద్యార్థులను ఆకర్షణీయమైన ప్యాకేజీలతో పూర్తిస్థాయి ఉద్యోగులుగా తీసుకున్నట్టు పేర్కొన్నారు.

తొలిసారి, ప్రభుత్వ రంగ సంస్థ భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ గీతంలో ప్రాంగణ నియామకం చేపట్టి, ముగ్గురు ఈఈసీఈ విద్యార్థులను ఫిక్స్ డ్ టర్మ్ ఇంజనీర్లుగా ఎంపిక చేసిందన్నారు. ఈ ఏడాది ప్రాంగణ నియామకాలలో స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు 1.4 కోట్ల గరిష్ఠ వార్షిక వేతనం పొందగా, బిజినెస్ 10 లక్షలు, సైన్స్ 16.42 లక్షలు, హ్యూమానిటీస్ 8.5 లక్షలు, ఫార్మసీ 6 లక్షల గరిష్ఠ వార్షిక వేతనాలు పొందినట్టు వెల్లడించారు. కాగా, గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థులు 6.00 లక్షల సగటు వార్షిక వేతనం పొందగా, స్కూల్ ఆఫ్ బిజినెస్ 7.5 లక్షల సగటు వార్షిక వేతనం పొందినట్టు తెలిపారు.లాభదాయకమైన జీతం ప్యాకేజీలను అందించే అగ్ర రిక్రూటర్లు- అమెజాన్ ?1.4 కోట్ల గరిష్ఠ వార్షిక వేతనం, అట్లాసియన్ ?60 లక్షల గరిష్ఠ వార్షిక వేతనం, మైక్రోసాఫ్ట్- ?51 లక్షలు, వర్చుసా ఇంటర్నేషనల్- ?47.9 లక్షలు, సిలికాన్ ల్యాబ్స్- ?30.6 లక్షలు, ఫెడరల్ బ్యాంక్- ?16.42 లక్షలు, అలాగే థాట్ వర్క్స్, ఒరాకిల్, డెలాయిట్, హెచ్ఎస్ బీసీ, డెలివరూ మొదలైనవి ఆకర్షణీయమైన వేతనాలతో గీతం విద్యార్థులను ఎంపిక చేసినట్టు వివరించారు. ప్రధాన రిక్రూటర్లు యాక్సెంచర్-91 మంది గీతం విద్యార్థులను ఎంపిక చేయగా, టెక్ మహీంద్రా-87 మందిని, రినెక్స్ టెక్నాలజీస్-70, ఎర్నెస్ట్ అండ్ యంగ్ జీడీఎస్-54, టీసీఎస్-34, కాగ్నిజెంట్-27 మందిని ఎంపిక చేసినట్టు తెలిపారు. విజేతల దినోత్సవం ఉదయం 9.30 గంటలకు ప్రారంభం కాగా, అరబిందో ఫార్మా అసోసియేట్ ప్రెసిడెంట్ డాక్టర్ కె.సురేష్ కుమార్, ఇనోవాలోన్ మానవ వనరుల విభాగం డైరెక్టర్ పద్మ దుడ్డు, ఇండియా టెక్ ఆక్యురేట్ సీనియర్ డైరెక్టర్ అండ్ జనరల్ మేనేజర్ కార్తీక్ యలమంచిలి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నేర్చుకోవడమనేది నిరంతర ప్రక్రియ అని, జీవితాంతం నేర్చుకుంటూనే ఉండాలని విద్యార్థులకు వారు సూచించారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితంలో నిరంతర వృద్ధికి కట్టుబడి ఉండాలన్నారు. హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ ప్రొఫెసర్ వీ.ఆర్. శాస్త్రి ప్రాంగణ నియామకాలలో ఎంపికైన విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తు నాయకులను రూపొందించడంలో అధ్యాపకుల అంకితభావం, కృషిని వారు ప్రశంసించారు. అర్థవంతమైన విజయాన్ని సాధించడంలో విద్య, నైపుణ్యాల పాత్రను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జి.శివకుమార్, డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, డాక్టర్ మోతాహర్ రెజా, డాక్టర్ బందన కుమార్ మిశ్రా, కె.ప్రదీప్ లతో పాటు, ఎంపికైన విద్యార్థుల తల్లిదండ్రులు, పలు విభాగాధిపతులు పాల్గొన్నారు. కెరీర్ గైడెన్స్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ కె.మమత అతిథులను స్వాగతించగా, స్కూల్ ఆఫ్ టెక్నాలజీ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.త్రినాథరావు వందన సమర్పణ చేశారు. తమ విద్యార్థులు విద్యా, వృత్తిపరమైన కార్యకలాపాలలో కొత్త ఎత్తులకు చేరుకోవడానికి, వారి నైపుణ్యాలను పెంపొందించడానికి గీతం కట్టుబడి ఉందని ఈ కార్యక్రమ నిర్వహణ ద్వారా చాటి చెప్పిందన్నారు.






## మేడే ఉత్సవాలను జయప్రదం చేయండి.

### సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లముల యాదగిరి.




**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:-**

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో మంగళవారం రోజున జరిగిన మండల కమిటీ సమావేశంలో మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఎల్లముల యాదగిరి పిలుపునిచ్చారు. మేడే ఉత్సవాలను వాడ వాడల ఉత్సాహభరితంగా విజయవంతం చేయాలని, కార్మికుల ఐక్యతను చాటి చెప్పాలని ఆయన అన్నారు. పని గంటలు తగ్గించాలని, పనికి తగిన వేతనం ఇవ్వాలని నాడు జరిపిన పెట్టుబడిదారి వ్యతిరేక వర్గ పోరాటంలో అసలు బాసిన అమరవీరుల రక్తంలో పుట్టిన జెండానే ఎర్రటి జెండాని , దాని ద్వారానే కార్మికుల హక్కులను సాధించుకున్నామని, అందుకే ప్రతి సంవత్సరం మే 1వ తేదీన కార్మిక దినోత్సవం గా జరుపుకుంటామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ డి ఫయాజ్ మియా, గ్రామ కార్యదర్శి తిపిరాల శ్రీకాంత్, సహాయ కార్యదర్శి ఎల్లముల కొమురెల్లి , సుంచు సత్తయ్య, కనుక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## సభ సక్సెస్ కు సహకరించిన శేరిలింగంపల్లి ప్రజలందరికి హృదయపూర్వక ధన్యవాదాలు..

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..శేరిలింగంపల్లి నియోజకవర్గం మసీద్ బండ లో రవి యాదవ్ సైన్యం ఆదివారం నాడు వరంగల్ లో ఎల్కతుర్తిలో జరిగిన బీఆర్ఎస్ 25వ రజోత్సవ సభను విజయవంతం చేసిన సందర్భంగా ముఖ్య నాయకులందరూ కలిసి మారబోయిన రవి యాదవ్ నీ మర్యాదపూర్వంగా శాల్వలతో సత్కరించడం జరిగింది. మారబోయిన రవి యాదవ్ మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజల ప్రతిస్పందన,ఆసక్తి,మరియు మద్దతు మాకు మరింత ఉత్తేజాన్ని ఇచ్చింది. ఈ విజయాన్ని ఆధారంగా చేసుకొని, బీఆర్ఎస్ పార్టీని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకుపోతామని నమ్మకం ను కల్పించారు అని బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు అందరూ ఎంతో సంతోషంగా కె సి ఆర్ బాపుని చూడడానికి తండోపతండాలుగా తరలి రావడం మా బిఆర్ఎస్ పార్టీకి మాకు ఎంతో గర్వకారణం. ప్రజలకు మంచి చెడు లో మా బిఆర్ఎస్ నాయకులు ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటారు అని తెలిపారు . ఈ కార్యక్రమంలో కే.ఎన్ రాములు, లింగం శ్రీను, శ్రీకాంత్ యాదవ్, ప్రభాకర్ గౌడ్,గద్దం శ్రీను, వెంకటరెడ్డి,సాయి నందన ముదిరాజ్, రవి కుమార్,విశ్వ చారీ, స్వామీనాథ్, స్వామి ముదిరాజ్, శ్రీను, శ్రీనివాస్ చారీ,జంగయ్య, బాలరాజు, జమ్మయ్య, సురేష్, రమేష్ గౌడ్, గంగాధర్ గౌడ్, కొండకల్ శ్రీనివాస్ గౌడ్, శంకర్, తదితరులు పాల్గొన్నారు.



# యజమాని అంటూ మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడి అరెస్టు



**వరంగల్,అక్షిత బ్యూరో:**

యజమాని పేరుతో మేసేజ్ చేసి కోట్లు కొట్టేసిన సైబర్ నేరస్థుడిని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కు చెందిన వరంగల్ పోలీస్ కమిషనరేట్ సైబర్ సెక్యూరిటీ పోలీసులు గత రాత్రి అరెస్టు చేసారు. నిందితుడి నుండి పోలీసులు రెండు సెల్ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ డి.ఎస్పీ సి.హెచ్. ఆర్.వి. ఫణీందర్ వివరాలను వెల్లడిస్తూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం, ప్రతాప్ ఘడ్ జిల్లాకు చెందిన నిందితుడు ప్రదీప్ కుమార్ (39) హన్మకొండ పట్టణంలోని ప్రముఖ హచరీస్ సంస్థలో పనిచేస్తున్న గుమాస్తాకు గత నెల 19వ తేదిన ఒక గుర్తు తెలియని ఫోన్ నంబర్ నుండి నేను మీ యజమానిని ఇది నా కొత్త ఫోన్ నంబర్ అని ఈ నంబర్ సేవ్ చేసుకోమ్మని సదరు సంస్థ గుమాస్తా వాట్సప్ మేసేజ్ పంపియడంతో తన యజమాని నంబర్ భ్రమ పడిన సంస్థ గుమాస్తా మేసేజ్లోని నంబర్ను తన ఫోన్లో సేవ్ చేసుకున్నాడు. మరుసటి రోజున గుమాస్తా తాను సేవ్ చేసుకున్న నంబర్కు ఫోన్ చేయగా నేను మీటింగ్లో వున్నాను తరువాత చేస్తాను అని సైబర్ నేరగాడు సమాధానం ఇస్తాడు. అనంతరం మరుసటి రోజున గుమాస్తా సేవ్ చేసుకున్న నంబర్ నుండి నిందితుడు చేయడంతో తన యజమాని ఫోన్ చేస్తున్నాడు అనుకొని ఫోన్ లిఫ్ట్ చేయడంతో, ఎక్కడ వున్నావు అని అడిగి తన బ్యాంక్ లావాదేవీలను తదితర వివరాలను అడిగి తెలుసుకోని, ప్రస్తుతం వున్న బ్యాంక్ బ్యాలెన్స్ నుండి తను చెప్పిన ఆకౌంట్కు డబ్బును ట్రాన్స్ఫర్ చేయమనడంతో ఫోన్లో మాట్లాడేది తన యజమానిగా భావించిన సదరు సంస్థ గుమాస్త నిందితుడు చెప్పిన బ్యాంక్ అకౌంట్కు రెండు దఫాలుగా మొత్తం ఒక కోటి 68లక్షల రూపాయలను బదిలీ చేశాడు. నిందితుడి పట్టుకోవడంలో శ్రమించిన సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ యాసిన్, ఎస్.ఐలు చరణ్, శివ, కానిస్టేబుళ్ళు శివ, జహూర్ ను డి.ఎస్పీ అభినందించారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ పోటీలను సద్వినియం చేసుకోవాలి

## గండూరి కృపాకర్ సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీటీడీ కళ్యాణ మండపంలో మే 4వ తేదీన సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే ఉమ్మడి నల్లగొండ జిల్లా అండర్ 7,9,15 బాలుర, బాలికలకుచెస్ పోటీలను విజయవంతం చేయాలని సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షుడు గండూరి కృపాకర్ అన్నారు. మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను గుర్తించేలా చేస్ పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. విద్యార్థుల్లో ఉన్న ఆసక్తిని గమనించి ఆ దిశగా వారిని ప్రోత్సహించేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. పోటీల్లో పాల్గొనేవిద్యార్థులుతప్పనిసరి డేట్ అఫ్ బర్త్ సర్టిఫికెట్ తో, హాజరుకావాలన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలను రాష్ట్రస్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాలకు ఎల్ సతీష్ కుమార్ 9394 753343 కి సంప్రదించాలన్నారు.

# భూ భారతి చట్టంతో భూ సమస్యలు దూరం

## మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**వరంగల్,అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా జిల్లా నాని గార్డెన్స్ నందు ఏర్పాటుచేసిన భూభారతి చట్టం అవగాహన సదస్సు కార్యక్రమంలో రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి , ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద, జి.డబ్ల్యు.ఎం.సి కమీషనర్ అశ్విని తానాజీ వాకడే పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి, వరంగల్ రెవిన్యూ డివిజనల్ అధికారులు సత్యపాల్, ఉమారాణి, స్థానిక ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గోన్నారు.




# జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జిల్లా ఇంచార్జ్ మంత్రినీ కలిసిన టీ యుడబ్ల్యూ జె (ఐ జె యూ)వరంగల్ జిల్లా కమిటీ నాయకులు



**వరంగల్,అక్షిత బ్యూరో:**

టీయూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జర్నలిస్టుల ప్రధాన సమస్యల పరిష్కారం గురించి మంగళవారం వినతి పత్రం అందించారు. మంగళవారం వరంగల్ ఉరుసు గుట్ట సమీపం లోని నాని గార్డెన్స్ లో జరిగిన భూభారతి పై ప్రజలకు అవగాహన సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డినీ టీ యు డబ్ల్యూ జే (ఐ జే యు) జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ రామచందర్ ,ప్రధాన కార్యదర్శి మట్టా దుర్గాప్రసాద్,జిల్లా కమిటీ బాధ్యులు మంత్రి ని కలిసి జర్నలిస్టుల చిరకాల వాంఛ డబల్ బెడ్ రూమ్ ఇండ్లను, ఇళ్ల స్థలాలను వరంగల్ జిల్లా లోని వర్కింగ్ జర్నలిస్టులకు కేటాయించాలని వినతి పత్రం అందజేసారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా యూనియన్ ఉపాధ్యక్షులు కూర్న వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు బొమ్మినేని సతీష్ గౌడ్, చిర్ర రాజు, కమిటీ సభ్యులు అక్ర%శీ%.బాబర్ బషీర్, సీనియర్ యూనియన్ నాయకులు పెరుమాండ్ల మధుసూదన్, కందుల శ్రీధర్, నిమ్మకాయల నరేష్, సిద్దోజు నితీష్ ,పారిజాతం సంతోష్ కుమార్, పేసరి రాజేంద్రప్రసాద్, రజిని నాయుడు, తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం అందజేసిన బీర్ల అనిత

**ఆలేరు అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ (ఎం) : మండలం పల్లెపహాడ్ గ్రామానికి చెందిన గజ్జెల్లి లావణ్య కీ. శే. నర్సింహా కూతురు వివాహానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సతీమణి బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనిత ఆర్థిక సహాయం అందజేశారు. బీర్ల ఫౌండేషన్ చైర్ పర్సన్ బీర్ల అనితకు అమ్మాయి కుటుంబ సభ్యులు బంధువులు కృతజ్ఞతలు తెలిపారు.



# దోస్త్ ప్రవేశాలలో సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు తొలి ప్రాధాన్యం

**వరంగల్, అక్షిత బ్యూరో:**

ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే దోస్త్ కౌన్సిలింగ్ లో దేశాయిపేట లోని సీకేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అందిస్తున్న బి. ఏ, బీకాం, బీఎస్సీ కోర్సులు ఎంపిక చేసుకునేందుకు తొలి ప్రాధాన్యం ఇవ్వాలని సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ (ఎఫ్ఎసి) డాక్టర్. ఏ .ధర్మారెడ్డి కోరారు. మంగళవారం సికేఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రవేశాల కరదీపిక ను ఆవిష్కరించారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఇంటర్ విద్య ఫలితాల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. సికేఎం డిగ్రీ కళాశాలలో అత్యున్నత విద్యార్హతలు కలిగిన అధ్యాపక బృందం, విశాలమైన తరగతి గదులు, ఈ లైబ్రరీ, లేబరేటరీ, బాలికల వసతి గృహం , ఎన్సిసి బాలురకు,బాలికలకు తదితర సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. సికేఎం కళాశాలలో చదువుకున్న ఎంతోమంది విద్యార్థులు వివిధ రంగాల్లో అత్యున్నత స్థాయిలో స్థిరపడ్డారని తెలియజేశారు. సికే ఎం డిగ్రీ కళాశాలలో బోధనతోపాటు క్రీడా, సాంస్కృతిక, సృజనాత్మక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థి క్లబ్బులను ఏర్పాటు చేసి తద్వారా సృజనాత్మకత ను వెలికి తీసేందుకు అవకాశాలు అందిస్తున్నట్లు తెలిపారు. రాబోయే విద్యా సంవత్సరంలో ఉన్నత విద్య కమిషనర్ ఆదేశానుసారం



చేపట్టబోయే మార్పులు కనుగుణంగా సికేఎం కళాశాలలో బోధన కోర్సులు అందుబాటులో ఉంటాయని విద్యార్థులు దోస్త్ ప్రవేశాలలో సికే ఎం డిగ్రీ కళాశాలలో చేరేందుకు తొలి ప్రాధాన్యం ఇచ్చి ఉజ్వల భవిష్యత్తును సాకారం చేసుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దోస్త్ ప్రవేశాలు కోఆర్డినేటర్ డాక్టర్ కే ఎల్ వి వరప్రసాదరావు, సభ్యులు ఎస్.అనిల్ కుమార్ ,డాక్టర్ పి. సతీష్ కుమార్, డాక్టర్ అయేషా, కళాశాల సూపరిండెంట్ జి. శ్రీనివాస్ అతిధి అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మూఢనమ్మకాలను నమ్మవద్దు

## అయినాపూర్ ప్రజలను చైతన్య పరిచిన కనువిప్పు కళాబృందం

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ డా.అనురాధ మేడం ఆదేశాల మేరకు సమాచార పౌరసంబంధాల శాఖ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఐనాపూర్ గ్రామంలో కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా కొమురవెల్లి మండల ఎస్ఐ లింగంపల్లి రాజు గౌడ్ హాజరైమాట్లాడుతూ, మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి గ్రామ ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయి. బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు.ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు.

ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు. చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు.ఉన్న కుటుంబ సభ్యులను దుఃఖసాగరంలో ముంచవద్దని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి. గంజాయి ఇతర మత్తు పదార్థాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో ఐనాపూర్ తాజా మాజీ సర్పంచ్ చెరుకు రమణా రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ కాయిత రాజేందర్ రెడ్డి,మాజీ ఎంపిటిసి మెరుగు కృష్ణ గౌడ్,మరియు సిద్దిపేట పోలీస్ కళాబృందం, సాంస్కృతిక సారధి కళాకారులు,బాలు,రాజు, తిరుమల పిన్నింటి రత్నం,పిల్లిట్ల శ్యామ్ సుందర్,సనువాల కనకయ్య,గెంటే హరిప్రసాద్,తండ బిక్షపతి,పిల్లిట్ల ప్రకాష్,శైలజ, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.



# అర్హత గల జర్నలిస్టులకు న్యాయం చేయాలి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

ఏప్రిల్ 30 న, బీజేపీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో అర్హత కలిగిన జర్నలిస్టులకు రాష్ట్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ శాంతియుత నిరసన దీక్ష చేపట్టనున్నట్లు బీజేపీ జిల్లా కార్యదర్శి గోకె వెంకటేష్ తెలిపారు. ఈ సందర్భంగా గోకె వెంకటేష్ మాట్లాడుతూ పత్రికా రంగం సమాజానికి నాల్గవ స్తంభంలా పనిచేస్తున్న విషయం అందరికీ తెలిసిందే అని అలాంటి పత్రిక రంగంలో ఉన్న జర్నలిస్టులు నిత్యం ప్రజల సమస్యలు వెలికి తీసి, ప్రజాస్వామ్యానికి బలాన్ని చేకూరుస్తూన్నారు. ఇలాంటి కీలక పాత్ర పోషించే జర్నలిస్టులకు జీవన భద్రత కల్పించటంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను, అర్హులైన జర్నలిస్టులకు అందజేస్తామని గత బీఆర్ఎస్ ప్రభుత్వం హామీ ఇచ్చింది. తరువాత అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పీఎం అవాస్ యోజన పథకం కింద నిర్మించిన ఇళ్లకు "ఇందిరమ్మ ఇల్లు"గా పేరు మర్చి ప్రచారం చేసుకోవడమే కాక, ఇప్పటి అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను ఇచ్చింది లేదన అందుకే ఏకశిలా పార్కు వద్ద దీక్ష చేపట్టనున్నట్టు తెలిపారు.

# జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభినయ్ పాదయాత్ర

**ఆలేరు అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ (ఎం) : రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జై బాబు జై భీమ్ జై సంవిధాన్ అభినయ్ కార్యక్రమంలో భాగంగా ఏఐసీసీ పిలుపుమేరకు ఈరోజు పల్లెర్ల గ్రామంలో ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆదేశాల మేరకు పల్లెర్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కొడిత్యాల నరేందర్ గుప్తా, మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, మాజీవార్డ్ మెంబర్ పెద్దగాని వెంకన్న, పాల సంఘం చైర్మన్ వస్తుపుల అంజయ్య, ఇందిరమ్మ కమిటీ మెంబర్ వస్తుపుల ఎల్లయ్య, పల్లెర్ల గ్రామం సోషల్ మీడియా కన్వీనర్ సంఘపాక సతీష్, ఏలూరి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేడి చంద్రయ్య, గర్షకోట మచ్చగిరి, మాజీ వార్డ్ మెంబర్ మంటిపెల్లి మచ్చగిరి, వస్పరి కిరణ్, మద్దికుంట వీరబాబు, కన్నెబోయిన మల్లయ్య, ఏనుగు సత్తిరెడ్డి, రాపోలు స్వామి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం





**వరంగల్, అక్షిత బ్యూరో:**

రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెలికాప్టర్ ద్వారా వరంగల్ మామునూర్ హెలిప్యాడ్ కు మంగళవారం చేరుకోగా , గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే తదితరులు పూల మొక్కలను అందించి ఘనంగా స్వాగతం పలికారు.

# మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం చేసిన కె హెచ్ ఆర్ ఫౌండేషన్

### నివాళులు అర్పించిన మండల అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ మాజీ, ఎంపిటిసి కవిత ఇంద్రారెడ్డి

**ఆలేరు అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ (ఎం) : మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు గంగారపు రాజు తండ్రి గంగారపు పరుశరాములు మరియు మామిడి యాదగిరి పార్థివదేహాలకు ఆత్మకూరు మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మాజీ ఎంపిటిసి కవిత ఇంద్రారెడ్డి పూలదండలు వేసి నివాళులు అర్పించారు.మృతి చెందిన విషయం తెలుసుకున్న బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హారదీప్ రెడ్డి కె హెచ్ ఆర్ ఫౌండేషన్ తరపున మృతుల కుటుంబానికి 5000 రూ చొప్పున రెండు కుటుంబాలకు ఆర్థిక సహకారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బి ఆర్ఎస్ నాయకులు మహిళ మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ , నాతి రాజు గౌడ్, ఎండి అజీముద్దీన్, కొండపల్లి అబ్బ సాయిలు, గట్టు శంకర్, గట్టు ఇస్తారి, బండ చంద్రయ్య, ఎలగందుల విజయ్, కదిరే నవీన్, ఎండి హైమద్, పంజాల రాజు, నాతి వినయ్, లోడి ప్రదీప్, కొంగరి పరుశరాములు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జైలు నుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్



**వరంగల్, అక్షిత బ్యూరో:**

దొంగతనాలను కట్టడి చేసేందుకు చోరీ కేసుల్లో శిక్ష అనుభవించి జైలునుండి బయటకు వచ్చే దొంగలపై నిఘా పెట్టాలని కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. మార్చ్ నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని వరంగల్ పోలీస్ కమిషనర్ కమిషనరేట్ కార్యాలయములో నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్‌లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్‌కు గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకోని, కేసుల పరిష్కారం కోసం తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితిగతులను అరా తీయాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ముమ్మరంగా పెట్రోలింగ్ నిర్వహించాలని. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో సిసి కెమెరాలు కీలకంగా నిలుస్తున్నాని, ఇందుకు గాను పోలీస్ స్టేషన్ పరిధిలో కెమెరా పనితీరుపై అధికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని.కొత్త సిసి కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని, పోలీస్ స్టేషన్ ల్లో పని చేసే మహిళా సిబ్బందితో అన్ని రకాల విధుల్లో రాణించే విధంగా వారిని ప్రోత్సహించడంతోపాటు మహిళా సిబ్బందిలో స్టేషన్ అధికారులు ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలని. జాతీయస్థాయిలో గుర్తింపు, అవార్డులు తీసుకొచ్చే విధంగా పోలీస్ స్టేషన్ నిర్వహణ ఉండాలని, రేయి పగలు ప్రజల కోసం పనిచేయాల్సి ఉంటుందని పోలీస్ శాఖకు కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చే పోలీసు అధికారులకు రివార్డులు అవార్డులు ఉంటాయని పోలీస్ కమిషనర్ అధికారులకు తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీలు రాజమహేంద్రనాయక్, అంకిత్‌కుమార్, జనార్ధన్, జనగాం ఏఎస్పీ చ్కైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గోన్నారు.

# ఘనంగా తెలంగాణ గాన కోకిల బెల్లి లలిత జయంతి వేడుకలు

**ఆలేరు అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ గాన కోకిల, తెలంగాణ మలిదశ ఉద్యమ నాయకురాలు బెల్లి లలితక్క జయంతి వేడుకలను యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రం కోసం బరి గీసి కొట్లాడిన వీర వనిత బెల్లి లలితక్క అని, ఆమె ఆశయాల కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలని కోరారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మంచినీళ్ల కోసం ఫ్లోరైడ్ సమస్య, వ్యభిచార నిర్మూలన కోసం ,సమ సమాజ స్థాపన కోసం అహర్నిశలు శ్రమించి తన పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేసిన గొప్ప మహా ప్రజా నాయకురాలని అన్నారు. తన పాటల ద్వారా తెలంగాణ ప్రజలలో వస్తున్న చైతన్యన్నీ తట్టుకోలేక కొన్ని దుష్టశక్తులు 17 ముక్కలుచేసి చంపారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అమరవీరుల పేరుపైన భవనం నిర్మించి, బెల్లి లలితక్క విగ్రహాన్ని జిల్లా కేంద్రంలో ఏర్పాటుచేసి ఆమె స్మారకార్థం ఒక గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని కోరారు. పాఠ్య పుస్తకాలలో లలితక్క జీవిత చరిత్రను చేర్చాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు మరియు తంగల్లపల్లి రవికుమార్ గారు, బెల్లి చంద్రశేఖర్ యాదవ్, గుండెబోయిన సురేష్ యాదవ్, ర్యాకాల రమేష్ యాదవ్, బాలన్న, కైరంకొండ వెంకటేష్ , బీసుకుంట్ల సత్యనారాయణ,సబర్కర్ వెంకన్న, కూర శివ,పర్వతి దశరథ యాదవ్, రంజిత్ యాదవ్, ముత్తు , మధుకర్ యాదవ్, పుట్ట శివ యాదవ్, భాగ్యరాజు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారిని దర్శించుకున్న నాయకులు

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో శ్రీ భవాని రుద్రేశ్వర స్వామి ఆలయంలో భైరవభట్ల చక్రధర్, నాగిళ్ల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ రుద్ర సహిత శత చండీయాగం మహోత్సవం వేడుకల సందర్భంగా మంగళవారం భైరభట్ల చక్రధర్ తో కలిసి అమ్మవారిని దర్శించుకున్న నాయకులు. అనంతరం నాయకులను శాలువాలతో ఘనంగా సన్మానించిన చక్రధర్. ఈ సందర్భంగా కాంగ్రెస్ చేర్యాల మండల శాఖ అధ్యక్షులు కొమ్మురవి మాట్లాడుతూ. .ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలు బాగా పండాలని, అన్ని గ్రామాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చేర్యాల పిఎసిఎస్ చైర్మన్ మెరుగు కృష్ణ, రాంపురం గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్, కొమురవెల్లి ఆలయ మాజీ డైరెక్టర్ శంకరచారి, నాయకులు పోరండ్ల వెంకటేష్, బండ బాల నరసయ్య, బండ శ్రీనివాస్ మరియు ఆకునూరు బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పాల బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

